# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 08, అక్టోబర్ 2025 | 16 పేజీలు


**కొత్తగూడెం, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించింది దానికి తోడు ఎన్నికలకు సమయం సమీపిస్తూ ఉండడంతో ప్రతి ఒక్కరిలో టెన్షన్ మొదలైంది నామినేషన్ల పర్వం మొదలుకాకముందే అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ను సంసిద్ధులను చేసి వారితో నామినే షన్లు వేయించేందుకు సిద్ధం కావాల్సి ఉండగా ఈ నేపథ్యంలోనే ఆశావ హులు పార్టీనే నమ్ముకుని పనిచేస్తున్న ముఖ్య నాయకులు రాజకీయ పలుకుబడి ఉన్న మాజీలు టికెట్ కోసం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది పార్టీ టికెట్ తీసుకొని బరిలో ఉంటే కార్యకర్తల అండదండలు బడా నాయకులు ఆశీస్సులు ప్రజల్లో పార్టీపై ఉన్న నమ్మకం తోడై అఖండ మెజారిటీతో గెలిచి తీరుతామని చాలామంది అధిష్టానం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ బడా నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డట్టు అవగతం అవుతోంది.








# సమీపిస్తున్న.. సమయం

2 లో..

- ఆశావహుల్లో టెన్షన్
- గెలిచే వారి కోసమే పార్టీల వేట
- ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ
- పార్టీ టికెట్ కోసం భారీ కసరత్తులు

ఎన్నికల సమయం సమీపిస్తూ ఉండడంతో ఇప్పటివరకు కొన్నిచోట్ల అభ్యర్థుల ఖరారు కాకపోవడం.. మరికొన్ని చోట్ల ఒకే పార్టీకి చెందిన నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం... కారణంగా కొంత గందరగోళం ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. ఆశావహుల్లో టెన్షన్ స్థానిక సంస్థలకు సంబంధించి జెడ్పిటిసి ఎంపీటీసీల రిజర్వేషన్లు ఖరారు కావడం దీనికి తోడు సర్పంచ్ ఎన్నికలకు కూడా గ్రీన్ సిగ్నల్ పడటంతో ఆశావహుల్లో మరింత టెన్షన్ మొదలైందని చెప్పక తప్పదం లేదు సమయం ఇంకా కొద్దిరోజులే ఉండడం పార్టీల నుండి సరైన సమాధానాలు రాకపోవడం కొన్ని పార్టీలు సరైన క్యాడర్ నాయకత్వం లేకపోవడంతో ఇప్పటివరకు అభ్యర్థుల ఎంపికలు వెనకంజలో ఉన్నట్లు తెలుస్తోంది అయితే ప్రధాన పార్టీలు మాత్రం అందరి నిర్ణయాల మేరకు ఆయా స్థానాల్లో ఎవరిని నిలబెడితే కచ్చితంగా గెలుస్తారో అని సమావేశాలు నిర్వహించుకుంటూ అభ్యర్థుల




# రౌడీయిజంపై ఖమ్మం పోలీస్ ఉక్కుపాదం!

- రౌడీ షీటర్లకు ఖాకీ "మార్క్" కౌన్సిలింగ్
- ఇతర ప్రాంతాల రౌడీషీటర్లకు ఆశ్రయం కల్పిస్తే నగర బహిష్కరణ
- గ్యాంగ్ వార్‌లో పాల్గొన్న రౌడీషీటర్లపై కేసులు నమోదు, రిమాండ్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

రౌడీ షీటర్ల పై ఖమ్మం పోలీసులు తమదైన శైలిలో ఉక్కు పాదం మోపుతున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై పోలీస్ "మార్క్" చూపెడుతున్నారు. ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరంలో గత కొంతకాలంగా బర్త్డే పార్టీల పేరుతో.. సోషల్ మీడియాలో, ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ పేరుతో

2 లో..



# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని టౌన్ ఏసీపీ రమణమూర్తి రౌడీషీటర్లను హెచ్చ రించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు, చెడు ప్రవర్తన కల్గిన వారిని ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు.



టౌన్ ఏసీపీ రమణమూర్తి

2వ పేజీలో...



2వ పేజీలో...

# ఆయుధాలు అప్పగిస్తాం

- ప్రజా జీవితంలో కలిసి పోరాటం
- మాడ్ డివిజన్ కమిటీ సనిత సంచలన లేఖ విడుదల

**చర్ల, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)** ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రజలతో సమస్యలపై పోరాడుతామని మావోయిస్టు మాడ్ డివిజన్ కమిటీ కార్యదర్శి సనిత పేరిట మంగళవారం పత్రికలకు సంచలన లేఖ విడుదలైంది. ఆమె పేరటి వెలువడిన లేఖలో పొలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను నేతృత్వంలోని సాయుధ పోరాటాన్ని త్యజించాలనే నిర్ణయానికి మా మాడ్ డివిజనల్ కమిటీ మద్దతు ఇస్తుంది. డివిజన్‌లోని వివిధ విభాగాలకు చెందిన మా సహచరులు కూడా దీనికి అనుకూలంగా ఉన్నారు. గతంలో ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మా పార్టీ ప్రధాన కార్యదర్శి మా బ్యూరో ఇన్‌చార్జ్ నేతృత్వంలో ఏప్రిల్ మే నెలల్లో జరిగిన ప్రయత్నాలకు మేము పూర్తిగా మద్దతు ఇచ్చాము. ఆ సమయంలో సాయుధ

## సమీపిస్తున్న సమయం...

(మొదటి పేజీ తరువాయి..)

ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ వైపు ప్రతి ఒక్కరి చూపు ఉండడంతో ఆశావహులు అందరూ అధికార పార్టీ అండదండల కోసం పరితపిస్తున్నట్లు తెలుస్తోంది తమ అనుచర గణంతో రాజకీయ పలుకుబడితో గతంలో నుండి పార్టీ టికెట్ కోసం ఆశిస్తున్న విషయాలను ముందుంచి ఖచ్చితంగా టికెట్ సాధించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది సమయం సమీపిస్తుం డడంతో టికెట్ వస్తుందా లేదా అనే గందరగోళం లో ఆశావహులు పడ్డట్లు పలువురు చర్చించుకుం టున్నారు. గెలిచే వారి కోసమే పార్టీల వే ప్రధాన పార్టీలన్నీ గత ఎన్నికల్లో ఎదుర్కొన్న చేదు అనుభవాలు జరిగిన సంఘటనలు అన్నిటినీ పరిగణలోకి తీసుకొని ఈసారి ఎన్నికల్లో ఆచితూచి అడుగు వేయాలని నిర్ణయంతో ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు వివరిస్తున్నాయి ఎందుకంటే అధికార పార్టీని ఎదుర్కొనేందుకు గట్టి బలం ఉండక తప్పదని నిర్ణయించుకొని ఖచ్చితంగా బరిలో ఉండే అభ్యర్థులు గెలిచి తీరుతారని నమ్మకం ఉంటేనే కానీ అభ్యర్థులను ఎంపిక చేయడం లేదంటూ పలువురు చర్చించుకుంటున్నారు అధికారంలో ఉన్న పార్టీ లోపాలను ఎత్తి చూపుతూ ప్రజల ముందుకెళ్లి ఓట్లు అభ్యర్థించి గెలవాలని లక్ష్యంతో ప్రత్యర్థి పార్టీలన్నీ ఏకమవుతున్నట్లు తెలుస్తోంది కొన్ని పార్టీలు పొత్తు పెట్టుకుని తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు సమాయత్తమ వుతున్నాయి ఏది ఏమైనా అన్ని పార్టీలు గెలిచేవారిని నిలబెట్టేందుకు వేట మొదలు పెట్టినట్లు ఆయా పార్టీల కార్యకర్తలు బాహాటంగానే చెప్పుకుం టున్నారు. అధికార పార్టీలో గందరగోళం? ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైపే ప్రతి ఒక్కరి చూపు ఉండడంతో అభ్యర్థుల ఎంపికలో గందరగోళం నెలకొన్నట్లు తెలుస్తోంది ఈ నేపథ్యంలోనే అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు అన్ని మండలాల సమావేశాలు నిర్వహిస్తూ ఆయా మండలాల్లో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ స్థానాలకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను కూడా స్వీకరిస్తున్నారు అయితే ఈ దరఖాస్తులన్నీ పరిశీలించి వారిలో ఎవరి నిలబెడితే కచ్చితంగా గెలిచి తీరుతారో ఫైనల్ చేసిన తర్వాతనే పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది అయితే అధికార పార్టీలో ముఖ్య నాయకులు సీటు కోసం గట్టి పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది జడ్పీ స్థానం జనరల్ కావడంతో హస్తం పార్టీలో గందరగోళం నెలకొనే ప్రమాదం ఉందని పార్టీని నమ్ముకొని ఉన్న రాష్ట్ర నాయకులు జెడ్పీ సీటు కోసం తమ వంతు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తామని చెప్పుకున్నా మరోవైపు మాత్రం వారి అనుచరులు మా నాయకుడికి జడ్పీ స్థానం వస్తుందని బాహాటంగానే చర్చించుకోవడం కొసమెరుపు అయితే అధిష్టానం నిర్ణయం మేరకే అందరు కట్టుబడి ఉంటారా లేదా టికెట్ రానివారు అధికార పార్టీ నుండే రెబెల్ గా మారి ఓట్లను చీల్చుతారా లేక పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి అందరూ కలిసికట్టుగా పనిచేస్తారా అనే విషయాలు అభ్యర్థుల ఎంపిక తర్వాత బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.



## భార్యను కిరాతకంగా చంపి, భర్త కూడా ఆత్మహత్య

జ్యూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :

అగ్నిసాక్షి గా మూడు ముళ్ళు వేసి.. ఏడు అడుగులు నడిచి, నిండు నూరేళ్ల కష్టసుఖాల్లో తోడుంటానని.. దైవసాక్షి గా ప్రమాణం చేసి మెడలో తాళికట్టిన భర్త కసాయివాడిగా మారాడు. తియ్యటి మాటలతో నమ్మించి ముందుగా పన్నిన పథకం ప్రకారం పొలానికి వెంట తీసుకెళ్లిన భార్యను కత్తితో అతి కిరాతకంగా భర్త నరికి హతమార్చిన సంఘటన సంచలనం సృష్టించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధి లోని పాపకొల్లు గ్రామానికి చెందిన ధారావత్ గోపి, సునీత దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా భార్యతో తరచుగా గొడవలు పడుతున్న గోపి, భార్య సునీతపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమం లో పథకం ప్రకారం, తన వెంట కోట కత్తి తీసుకొని భార్యను పని పేరుతో సోమవారం పంట పొలానికి తీసుకువెళ్లాడు. మధ్యాహ్న సమయంలో భార్య ముఖంపై కోట కత్తితో అతి కిరాతకంగా నరికి చంపాడు. పొద్దుపోయేం తవరకు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు రాలేదని పిల్లలు దగ్గర బంధు వులకు తెలిపారు. బంధువులు పొలానికి వెళ్లి చూడగా చేలో సునీత తలకు బలంగా గాయమై తీవ్ర రక్తస్రావంతో విగత జీవిగా పడి ఉంది. భర్త కనిపిం చకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాత్రి పొద్దు పోయేంతవరకు భర్త గోపి కోసం వెతికారు. భార్యను చంపిన తర్వాత గోపి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆచూకీ మంగళవారం లభిం చింది. చివరకు ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులు లేని అనాథలు అయ్యారు. జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలా నికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## రౌడీయిజంపై ఖమ్మం పోలీస్ ఉక్కు పాదం.!

(మొదటి పేజీ తరువాయి..)

రౌడీయిజాన్ని హీరోయిజంలా ప్రదర్శిస్తూ.. అమాయక యువకులు, విద్యార్థులను ఆకర్షిస్తున్న అంశాలపై, ఖమ్మంలో రౌడీ షీటర్ల ఘర్షణ పై ప్రభాత వార్త వరుస కథనాలు ప్రచురించింది. దీంతో స్పందించిన ఖమ్మం పోలీసులు రౌడీయిజం పై పోలీస్ మార్క్ చూపెడుతున్నారు. ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాలతో ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్లు ఉన్న రౌడీ షీటర్ లను పిలిపించి కౌన్సిలింగ్ గత రెండు రోజులుగా నిర్వహించారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని, రౌడీయిజం పేరుతో సెటిల్మెంట్లు, దందాలు నిర్వహిస్తే ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. అనవసరమైన గొడవలు, ఘర్షణలు సృష్టిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, బర్త్డేల పేరుతో ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి లేనిపోని ఘర్షణలు అల్లర్లు సృష్టించే వారి పైన కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా రౌడీ షీట్లు ఉన్న వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు వివాదం కలిగిస్తూ.. గ్యాంగ్ వార్లకు పాల్పడే అసాంఘిక శక్తుల ఆటలు కట్టిస్తామని, అమాయక యువకులు, విద్యార్థులను తమ వెంట తిప్పుకొనే రౌడీ షీటర్ల పై ఇక కఠినంగా వ్యవహరిస్తామని ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి హెచ్చరించారు.

### రౌడీ షీటర్ రిమాండ్

ఖమ్మం నగరంలో ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల రెండో తేదీన దసరా సందర్భంగా ముగ్గురు రౌడీషీటర్ల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ నేపథ్యంలో గణేష్ అనే రౌడీషీటర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు క్రైమ్ నెంబర్ 578/25 కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో సోమవారం రాత్రి కాల్వొడ్డు ప్రాంతానికి చెందిన భద్రుల్లా అనే వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ తరలించారు. అదేవిధంగా ఈ ఘర్షణలో పాలుపంచుకున్న మరికొందరు రౌడీషీటర్లు వారి అనుచరులను లోతుగా విచారిస్తున్నట్లు సమాచారం తెలిసింది.

## పంట వ్యర్థాలను కాల్చి వేయవద్దు

### భూమిలోనే వ్యర్థాలను దున్నితే భూసార రక్షణ

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

కారేపల్లి కారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త



రైతులు పంట వ్యర్థాలను కాల్చి వేయడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని లోని వ్యర్థాలను దున్నితే భూసారానికి రక్షణగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు.సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మాణిక్యారం, ఎర్రబోడు గ్రామ పంచాయతీల్లో పంట పొలాలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులు వచ్చిన క్రమంలో పంటల దిగుబడికి మేలైన వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. అన్నారు. నీటి వసతి పెరగడంతో ఏటా రెండు పంటలు పండే విస్తీర్ణం అధికమైందని తెలిపారు. ఫలితంగా పంట వ్యర్థాలు సైతం భారీగా పెరగడంతో వాటి నిర్వహణ ప్రస్తుతం రైతులకు సవాలుగా మారిందన్నారు. పంట పూర్తయిన తరవాత ఆ అవశేషాలు మట్టిలో కుళ్ళిపోవడానికి ఆయా పంటలను బట్టి నెల నుంచి మూడు నెలల సమయం పడుతుంది. వెంటనే మరో పంట వేయడానికి రైతులు ఆ అవశేషాలను వేస్తున్నట్టు తెలిపారు. రైతులు వ్యర్థాలను కాల్చివేయడందాన్ని చాలా సులభమైన పద్ధతిగా భావి స్తున్నారన్నారు. దానివల్ల భూమి పై పొరల్లో ఉండే సూక్ష్మ పోషకాలకు నష్టం వాటిల్లి భూసారం తగ్గి పోతుందని తెలిపారు .నీటిని శోషించుకునే తత్వాన్ని నేల కొంతవరకు కోల్పోవడంతో అది దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు కంపోస్ట్ తయారీకి మార్గ దర్శకాలను రూపొందించి పంట అవశేషాలతో రైతులు దాన్ని తయారు చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుం దన్నారు. బయో విద్యుత్తు ప్లాంట్లను సైతం నెలకొల్పోతే ఇలా పలు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరిస్తే పంట పొలాల్లో పొగలు కనిపించవున్నారు.. పర్యావరణానికి కాలుష్యం బెడద కొంతవరకూ తప్పుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిబట్టు అశోక్ కుమార్, ఏఈఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను ప్రభవితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. పద్దతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదుచేస్తామన్నారు.గతంలో ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆయుధాలు అప్పగిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)



పోరాటాన్ని త్యజించాలనే నిర్ణయానికి మా మద్దతు తెలిపామని కామ్రేడ్ సోను కార్యకర్తలకు చేసిన విజ్ఞప్తులను మరియు ప్రజలకు చేసిన విజ్ఞప్తులను మేము చదివాము. దేశంలో మరియు ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను సరిగ్గా గుర్తించడంలోనూ తదనుగుణంగా విప్లవాత్మక ఉద్యమంలో అవసరమైన మార్పులు చేయడంలో మా సిసి ( సెంట్రల్ కమిటీ )విఫలమైందని తెలిపారు. ఫలితంగా ఉద్యమం క్రమ క్రమంగా బలహీనపడింది. మావోయిస్టు ఉద్యమంలో చురుకైన ప్రజల భాగస్వామ్యం కూడా తగ్గింది. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ముందుకు తీసుకెళ్లడానికి మాకు చాలా అవకాశాలు ఉన్నాయి. కానీ వాటిని స్వాధీనం చేసుకోవడంలో మేము విఫలంమ అయ్యాము. మారిన పరిస్థితులకు అనుగుణంగా కాకుండా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వలన మా ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ పరిస్థితిలో సాయుధ పోరాటాన్ని విడిచిపెట్టి అన్ని స్నేహపూర్వక సంస్థలతో కలిసి ప్రజలలో పనిచేయాలని మేము నిర్ణయించుకున్నామని లేఖలో తెలిపారు.ప్రస్తుత పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నందున మేము తీసుకుంటున్న నిర్ణయాన్ని అర్థం చేసుకుని మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మా విజ్ఞప్తి:మాఢ్ డివిజనల్ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని డివిజన్‌లోని పార్టీకి మరియు పీపుల్స్ కన్‌స్ట్రక్షన్ కార్మికులకు వివరించాలి. కొనసాగుతున్న అణచివేత ప్రచారాల మధ్య మేము ఈ పనిని పూర్తి చేయలేము.మేము దానిని సాధ్యమైనంత తక్కువ సమయంలో పూర్తి చేస్తాము. మాడ్ ప్రాంతంలో ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలా పాలు జరగవని మేము బాధ్యతాయుతంగా ప్రకటిస్తున్నాము. దీనిని సాధించడానికి దయచేసి కొంతకాలం పోలీసు గస్తీని నిలిపివేయాలని ఈ నెల 15వ తేదీలోపు ఈ పనిని పూర్తి చేస్తామని సనిత పేరుతో పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# నాణ్యత ముసుగులో నకిలీ దగ్గు మందులా..?

## వైద్యుల పర్యవేక్షణలోనే వాడుతున్నారా...? ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారా...? జనరక్ పేరుతో అడ్డగోలుగా మార్కెట్లోకి వస్తున్న పలు కంపెనీల దగ్గు, తదితర మందులు...?

*కొణిజర్ల అక్టోబర్ 07 ప్రభాత వార్త:*

వైద్యో నారాయణ హరి అనే వాస్తవ నానుడి నేటికీ సాక్షాత్కారమే.. కానీ ఏ వైద్యుడైనా రోగికి వైద్యం చేయాలంటే ఆయా జబ్బులకు తగ్గట్లు నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న మందులు ఉండడం అత్యావశ్యకమే. ఐనా కొందరు స్వలాభకాంక్షతో అడ్డదారుల్లో ప్రవేశించి ఫార్మా కంపెనీలు పెట్టి జనరిక్ మందుల పేరుతో నాణ్యత ముసుగులో నకిలీ దగ్గు, తదితర మందులు తయారు చేసి, దేశ, రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూటర్లు,మెడికల్ షాపుల మాయాజాలంతో కుమ్మక్కై విచ్చలవిడిగా పంపిణీ చేస్తూ, డ్రగ్స్ కంట్రోల్ నిబంధనలను కూడా ఉల్లంఘించి నచ్చిన రేటుకి అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ నిత్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయనడంలో సందేహం లేని మిలియన్ దాలర్ల ప్రశ్నగా.. మన దేశంలోనే బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో దగ్గు మందు సేవించి సుమారు 8మంది చిన్నారులు మృత్యువాత పడ్డ ఘటనలే ప్రత్యక్ష సాక్ష్యం.కాగాఇటువంటి



తరహా మందులు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా చాలామనీ అవుతున్నయన్న సందేహం ప్రజల్లో లేకపోలేదు. కొన్ని ఫార్మా కంపెనీల పలు రకాల దగ్గు మందులుతోపాటు, ఇతర మందులు జనరిక్ పేరుతో డిస్ట్రిబ్యూటర్ల నుండి, మెడికల్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్నాయనే అనుమానం. కాగా ఇట్టి మందుల ధరలు చాలా స్వల్పమే అయినా, మెడికల్ యాజమాన్యాలు స్వలాభిపేక్షకాంక్షతో ఇష్టారీతిధరలతో, డాక్టర్ చీటీ ఉన్నా లేకున్నా నచ్చినట్లు మందులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారనేది ప్రజల వాస్తవ విమర్శ.ఇట్టి మందుల నాణ్యత ప్రమాణాలు, దరలు తదితర విషయాలపై ఎప్పటికప్పుడు ఆయా రాష్ట్రాల, జిల్లాల పరిధిలో గల డ్రగ్ కంట్రోల్ అధికారులు భాద్యతతో నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నా కానీ కొన్ని కంపెనీలు అడ్డదారుల్లో ప్రవేశించి కొందరు మాయా డిస్ట్రిబ్యూటర్లతో కుమ్మక్కై డ్రగ్ కంట్రోల్ అధికారులను సైతం కన్నుగప్పి మరీ, కొందరు మెడికల్ షాపులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకొని ,ఇష్టంమొచ్చినట్లు మందులు అమ్మి సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వాస్తవానికి కొన్ని రకాల దగ్గు మందులు నిజంగా పని చేస్తాయా లేదా ప్రజల ప్రాణాలు తీస్తాయా అనే సందేహ భయం ప్రజలను వెంటాడుతున్న వాస్తవ దుస్థితి. ఇటు ప్రజలు తమ తమ జబ్బులకు వాడుతున్న మందులు వైద్యులు సలహా, సూచన, పర్యవేక్షణలోనే వాడుతున్నారా అంటే నలభై శాతం మంది ప్రజలు వైద్యులను సంప్రదించకుండా నేరుగా మెడికల్ షాపుల దగ్గరికి వెళ్లి జలుబు, జ్వరం, దగ్గు వస్తుందని మందులు కొనుక్కొని వాడుకొని ప్రాణాలు మీదకి తెచ్చుకోవడం పరిపాటుగా మారింది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ సాక్ష్యం జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న కొణిజర్ల మండలంలోనే ముగ్గురు డెంగ్యూ లక్షణాలు బారిన పడి, వైద్యులను సంప్రదించకుండా సొంత వైద్యం చేసుకోవడంతో అదే జ్వరం తీవ్రమై హాస్పిటల్కెళ్ళి వైద్య చికిత్స తీసుకున్నా కూడా పరిస్థితి చేయి దాటి ప్రాణాలు పోగొట్టుకున్నారనేది సత్య విమర్శ.ఇలాంటి ఘటనలు దేశంలో కోకొల్లలు.. మరి కొన్ని సందర్భాల్లో వైద్యుల పర్యవేక్షణ లోనే వైద్య చికిత్స చేఇంచుకున్నా కూడా నకిలీ మందులతో ప్రాణాలు పోతున్నాయానే ప్రజల వాదనా లేకపోలేదు. ప్రజలు కూడా మందులు వాడే విషయంలో పతప్పనిసరిగా వైద్యుల సూచన, సలహాలు పాటించి ప్రత్యేక అవగాహన, భాద్యత గుర్తెరిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన.కావున సంబంధిత డ్రగ్ కంట్రోల్ అధికారులు నకిలీ మందులు మార్కెట్లోకి రాకుండా ఫార్మా కంపెనీలపై కొరడా ఝులిపించి నియంత్రించి, వైద్యులు రాసిన మందులు చిట్టీలు లేకుండా మెడికల్ షాపుల్లో మందులు అమ్మకుండా ప్రత్యేక చెర్యలు చేపట్టి, ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత



*ములుకలపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త :*

ఇబ్రహీంపేట నుండి హైదరాబాద్కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక లారీని మంగళవారం స్థానిక ఎస్సై మదుప్రసాద్ పట్టుకున్నారు. కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట నుండి ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను భారీ లారీలో లోడ్ చేసి హైదరాబాద్కు తరలిస్తున్నారు. పక్కా సమాచారం అందుకున్న ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్నారు.లారీతో పాటు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మైనింగ్ మరియు రవాణా చేస్తున్న అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

*నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కూతురు గాండ్ల.సహస్ర(జాను)(09) గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన పల్లవిని సన్మానించిన మెపా



*దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన బోనగిరి కమలాకర్కళ్యాణి ముదిరాజ్ దంపతుల కుమార్తె బోనగిరి పల్లవి ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 358 మార్కులు సాధించారన్నారు. కొమురం బీమ్ ఆసీఫాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీఎస్ సీటు సాధించారన్నారు. మంగళవారం మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనగిరి పల్లవిని శాలువాలతో ఘనంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ సన్మానించారు. పల్లవి చిన్ననాటి నుండి చదువుల్లో రాణించిందన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సేవలు అందించి మంచి పేరు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల స్వప్న, మండల ఉపాధ్యక్షుడు సంకెల్ల స్వామి, ప్రధాన కారయదర్శి జెటబోయిన రాజేందర్, సంకెల్ల రాజు, బోనగిరి గణేష్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలపై చిన్నపిల్లలకు టీకాలు వేయించేవిధంగా చూడాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, భరత్కుమార్, దుర్గారాణి, పృథ్వీరాజ్, సిహెచ్వో సలోమి, ఏఎన్ఎంలు సరస్వతి, బుజ్జమ్మ, రజిత, కోమల, ఎల్టీ స్వప్న, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు, సునిత, శారద, శ్రీదేవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఆలయ పూజారి ఈశ్వర శాస్త్రి గుండెపోటుతో మృతి

*ుకారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త*



సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన ఆలయ పూజారి గోదావరి ఈశ్వర శాస్త్రి(60) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. అర్చక సంఘం సభ్యులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు మండలంలోని పరిసర ప్రాంతాల్లో గత 20 సంవత్సరాలకు పైగా అర్చక వృత్తి కొనసాగిస్తున్నాడు. కొంతకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేశారు. అర్చక సంఘం తరఫున బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘం అధ్యక్షుడు కైలాస శర్మ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. సంఘం తరఫున తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కైలాస్ శర్మ సురేష్ శర్మ గణపతి పట్ల వెంకటేశ్వర శర్మ మధుసూదన శర్మ లక్ష్మీ ్మనారాయణ రామకృష్ణ అచ్యుత రామారావు ఊటుకూరి ప్రసాద్ ఊట్కూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్దం కండి మాజీ శాసనసభ్యులు సండ్ర



*తల్లాడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారుగూడెంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సండ్ర మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉందని, స్థానిక నాయకత్వం అభ్యర్ధుల ఎంపికపై కసరత్తు చేసి ఎంపిక చేయాలని సూచించారు. గ్రామ స్థాయినాయకత్వం ప్రత్యేక చొరవ చూపి అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోనల్ చైర్మన్లు, మాజీ సర్పంచ్లు పాల్గొన్నారు.

## దొడ్డా కృష్ణయ్య ధన్యజీవి



*తల్లాడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త*

దివంగత దొడ్డా కృష్ణయ్య నిరంతరం పేద ప్రజల కోసం తపించారని, ఆయన మరణించి మూడు దశాబ్దాలు పూర్తైనా గ్రామంలో ఆదరణ తగ్గలేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండలంలోని అన్నారుగూడెంలో దివంగత దొడ్డా కృష్ణయ్య 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ దొడ్డా కృష్ణయ్య మరణించి 32 సంవత్సరాలు కావస్తున్నా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన దొడ్డా కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీగా పట్టుబడిన దీపావళి బాంబులు

**-జనావాసల్లోనే భారీగా నిల్వలు**

**-గ్యాస్ కంపెనీ వద్దనే భారీగా పట్టుబడిన వైనం**

**-చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు**

**-సుమారు రూ.10లక్షల చేరువలో స్వాధీనం చేసుకున్న సామాగ్రి**

**-ఒక్కసారిగా విస్మయానికి గురైన ప్రజానీకం**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో పోలీసుల పనితీరుపై ఇటీవల కాలంలో చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వారి సేవలపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నా ... దానికి కూడా సంతృప్తి చెందలేదు అన్న చందంగా భద్రాచలం పోలీసు శాఖ పనిచేస్తుంది అనడానికి దీనికన్న మరొక ప్రత్యేక సాక్షి లేదెమో... ఒకటా ... రెండా .. ఏకంగా సుమారు రూ.10లక్షల విలువైన దీపావళి బాంబుల సామాగ్రి నిల్వలు గల స్థావరాలను కనిపెట్టి కేసులు నమోదు చేశారంటే అతిశయోక్తి మానదు. దీపావళి బాంబుల నిల్వల స్థావరాలు అంటే సాధారణంగా జనావాసాల్లో కన్నా కొంచెం దూరంగా పెడుతుంటారు కొందరు ప్రబుద్ధులు ... అలాంటిది ఏకంగా బరితెగించి మరీ జనావాసాల్లో మధ్య ఉన్న గ్యాస్ కంపెనీకు 10 అడుగుల దూరాన గల భారీ స్థావరాన్నే గుర్తించారంటే వారి నిఘా నేత్రాన్ని అభినందించక తప్పదు.

గతంలో భద్రాచలం వద్ద గల గోదావరి నదీ అవతల ఉన్న సారపాకలో ఒక దీపావళి బాంబుల స్థావరంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా అగ్గి చెలరేగడంతో అది వ్యాప్తి చెంది కొందరు సజీవ దహనం అయ్యారు. దీనికి కారణమైన ఆ స్థావరాన్ని ఏర్పాటు చేసిన వారు కూడా శిక్ష అనుభవించినట్లుగా వారిలో కొందరు సజీవ దహనం అయ్యారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఆగ్రహావేశాలకు గురైన ప్రజలు ... ముందుగానే సంబంధిత అధికారులు గుర్తించి ఉంటే ఇంతటి ప్రాణ,ఆస్తి నష్టాన్ని కాపాడే వారని, వారి నిర్లక్ష్య ధోరణే పలువురిని బలికొందని దుమ్మెత్తిపోశారు. అయినా కానీ కొందరు దుర్మార్గులు తమ ధనార్జనే ధ్యేయంగా ఇటువంటి ఘటనలు మరిచి వారీ వక్రబుద్దిని మరలా నిరూపించుకుంటున్నారు.

వివరాలలోకి వెళితే ... మంగళవారం భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు నేతృత్వంలో ఎస్సైలు సతీష్, రామకృష్ణలు నిఘా వర్గాల సమాచారం, నమ్మదగిన సమాచారం మేరకు .. పట్టణ వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టగా భారీగా దీపావళి బాంబుల స్థావరాలను కనుగొన్నారు. ఇండస్ట్రీరియల్ ఏరియాలోని అడబాల వెంకటేశ్వరరావు వద్ద రూ.2.5లక్షల విలువైన దీపావళి బాంబుల సామాగ్రిని స్వాధీనం చేసుకోగా ... భగవాన్‌దాస్ కాలనీకు చెందిన పేరూరి శ్రీనివాస్ వద్ద రూ.2.7లక్షల సామాగ్రి, ఇండస్ట్రీరియల్ ఏరియా వద్ద గల హరీష్ వద్ద నుంచి రూ.1.10 లక్షల సామాగ్రి, భద్రాచలం పట్టణంలోని భద్రాద్రి గ్యాస్ కంపెనీకు 10 అడుగుల దూరంలో గల స్థలశీల సునీల్ వద్ద నుంచి ఏకంగా రూ.3.4లక్షల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో విస్మయానికి గురైన పట్టణ వాసులు వీరి ధనార్జనకు ఇంకా ఎంతమంది ప్రాణాలు బలికొంటారు అని దుమ్మెత్తి పోయారు. ఏకంగా గ్యాస్ కంపెనీ పక్కనే ఇంత భారీ ఎత్తున దీపావళి బాంబులు పట్టుబడడంతో ప్రజల గుండెలు జారినట్లు అయ్యింది. ముందుగానే పోలీసులు గుర్తించి స్వాధీన పరుచుకోవడం మా ప్రాణాలను కాపాడినట్లేనని పోలీసులపై ప్రశంసల వర్షం కురిపించారు.

# వాగులో మునిగి మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్ గ్రేసియా మంజూరు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన పొనెగొండ వెంకన్న అనే వ్యక్తి సెప్టెంబర్ 7వ తేదీన చిన్న బండిరేవు గ్రామ సమీపంలో ఉన్న గుబ్బలమంగి వాగులో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు మృతుని కుటుంబానికి పకృతి విపత్తు నిర్వహణ శాఖ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా మంజూరు చేశార సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు గుబ్బలమంగు వాగు ఉధృతంగా ప్రవహించడంతో వెంకన్న ప్రమాదవశాత్తు వాగులో మునిగి మృతి చెందాడు ఈ విషయమై దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించడంతో మృతుని కుటుంబానికి ఎక్స్రేషియా నిధులు మంజూరు చేశారు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన నిధులను ఆ కుటుంబానికి త్వరలో అందజేయనున్నట్లు దుమ్ముగూడెం తాసిల్దార్ విలేఖర్లకు తెలిపారు

# ఆదికర్మ అభయాన్ లబ్ధిదారుల జాబితా నివేదికలు పంపండి

**- టెలికాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర రెడ్డి**

భద్రాచలం ప్రభాతవార్త :

ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు మౌలిక వసతుల కల్పనకు ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాల వారిగా తయారుచేసిన నివేదికలు పూర్తి చేసి కంప్యూటర్లో అప్లోడ్ చేసి కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి త్వరితగతిన పంపించాలని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి సంబంధిత ఐటీడీఏ పీవోలు మరియు డిటిడిఓ అధికారులకు తెలిపారు. మంగళవారం కమిషనర్ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద రూపొందించిన ప్రణాళికల గురించి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అయ్యేలా అధికారులు ఇప్పటికే ఇంటింటికి తిరిగి గ్రామంలో కావలసిన మౌలిక వసతుల గురించి నివేదికలు తయారు చేయడం జరిగిందని అలాగే ప్రతి గ్రామపంచాయతీలో ప్రారంభించిన ఆది సేవా కేంద్రాలు పర్మినెంట్ గా గ్రామంలోని సమస్యలు చర్చించుకోవడానికి ప్రారంభించినందున దానికి సంబంధించిన ఫోటో తీసి నివేదికలతో పాటు పంపించాలని, గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి తయారు చేసే వర్క్ బుక్ పనులు కూడా త్వరితిగతన పూర్తి కావాలని, గుర్తించిన పనులు మరియు సమస్యలకు సంబంధించిన నివేదికలు ఎంత తొందరగా పంపిస్తే వాటిని మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీకి పంపిస్తే నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని అన్నారు. 2011 జనాభా సెన్సెస్ ప్రకారము ఇప్పుడు గుర్తించిన గ్రామాలలో కొన్నిచోట్ల గిరిజనులు లేరని తెలుస్తున్నందున సంబంధిత నోడల్ అధికారులు ప్రత్యేకంగా ఆ గ్రామాన్ని సందర్శించి ఆ మేజర్ గ్రామానికి సంబంధించిన హెబిటేషన్లలో ఉన్న గిరిజనుల సమస్యలు మరియు మౌలిక వసతులు గుర్తించి నివేదికలు రూపొందించాలని అన్నారు. తమరి సూచనలు ప్రకారము ఐటీడీఏ పరిధిలోని 19 మండలాలలో 130 గ్రామాలలో ఆదిశేవా కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ప్రతి గ్రామానికి ఇంటింటికి తిరిగి గ్రామాలలో ఉన్న సమస్యలు మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నివేదికలు అప్లోడ్ చేస్తున్నామని, ఆది మీసేవ కేంద్రానికి సంబంధించిన ఫోటో కాపీలు కూడా జతపరుస్తున్నామని, గ్రామాలలోని సమస్యల వర్క్ బుక్ ను కూడా త్వరితగతిన రూపొందిస్తామని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో టి సి ఆర్ టిఐ డైరెక్టర్ సమాజ్వాల మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బలమున్న స్థానాల్లో సిపిఎం పోటీ...

**- కలిసి వచ్చే వారితో సర్దుబాట్లు...**

**- పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ యంత్రాంగం కృషి చేయాలి...**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్....**


భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :




రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని బలమున్న ప్రతిచోట కచ్చితంగా సిపిఐఎం పోటీ చేస్తుందని పోటీ చేసిన ప్రతి సిపిఐ ఎం అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పనిచేయాలని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చంద్రరావు భవనంలో ఎం.బి. నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏజే రమేష్ హాజరై మాట్లాడారు. గతంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పనిచేసిన సిపిఐఎం ప్రతినిధులు నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందించాలని ఏ ఒక్క అవినీతి మరక లేకుండా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో నిజమైన స్వచ్ఛమైన ప్రజా పాలన అందించేందుకు సిపిఎం పార్టీ కలిసి వచ్చే లౌకిక శక్తులను కలుపుకొని ముందుకెళ్తుందని అన్నారు. ఎవరితో పొత్తులున్నా లేకున్నా పార్టీ సంస్థాగతంగా బలమున్న ప్రతిచోట అభ్యర్థులను నిలబెడుతుందని ఆయా అభ్యర్థుల గెలుపుకి పార్టీ యంత్రాంగం నిరంతరాయంగా కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థలలో మతతత్వ పార్టీలకు చోటునివ్వద్దని ఆయన కోరారు. స్థానిక సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న సిపిఎం అభ్యర్థులను ఈ ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు. ఐదు సంవత్సరాలపాటు మన తలరాత నిర్ణయించే అమూల్యమైన ఓటుని కులానికో, మతానికో ప్రాంతానికో ముడిపెట్టి అమ్ముకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి ్ర పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ఎస్డిపి రోజ్ నకరికంటి నాగరాజు జీవనజ్యోతి సంద్ర భూపేంద్ర అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఐటీడీఏ ఇన్చార్జి డిడికు సన్మానం

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలం ఐ టి డి ఎ గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను రిటైర్డ్ ఏ సి ఎం ఓ రమణయ్య డిడి ట్రైబల్ వెల్ఫేర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఛాంబర్ లో అశోకుని కలిసి బొకేను అందించారు. కార్యాలయంలోని సెక్షన్లకు సంబంధించిన పనుల విషయంలో సలహాలు సూచనలు ఇస్తూ సిబ్బందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రిటైర్డ్ ఏ సి యం ఓ రమణయ్య డిడి కి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# జీవితంలో మార్పు అనేది సహజం...

**- హెడ్ఆఫీస్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు**

**- నివాళులర్పించిన డైరెక్టర్స్...**

కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:




సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద మంగళవారము మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి పి) శ్రీ కే.వెంకటేశ్వర్లు పాల్గొని మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిధులు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, మన సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని తెలిపారు. జీవితంలో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాసం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్పూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో మరియు మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని తద్వారా మనతో పాటు మన కుటుంబాన్ని మరియు సమాజం యొక్క అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహిస్తామని తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు తో పాటు సిఎంఓఏఐ అధ్యక్షుడు టి.లక్షి ్మపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజే మురళీధర రావు, జిఎం(ఆర్ డి) ఎం.కనకయ్య, జిఎం(ఎఫ్ ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(హెచ్ఆర్‌డి) టి.వెంకట రామి రెడ్డి, సెక్రెటరీ(సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జిఎం ( ఐ పిఎం) ఎం .శ్రీహరి, ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం( పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ , కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏసిపి అంతిమ యాత్రలో పాల్గొన్న కామేష్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



గుండెపోటుతో హఠాన్మరణం పొందిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి అంతిమయాత్రలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్ర కామేష్ పాల్గొని పాడే మోశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాడెమోసి నివాలర్పించడం జరిగింది.

# స్మశాన వాటికలో లైట్లు ఏర్పాటు చేయాలి..

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



కార్పొరేషన్ పరిధిలోని గోధుమవాగు ప్రక్కన వున్న స్మశాన వాటికలో లైట్లు ఏర్పాట్లు చేయాలనీ భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ కమిషనర్ సుజాతను కలిసి వినతి పత్రం అందజేశారు. చికెన్ షాపు వ్యర్థాలు, చేపల వృధాలు దుర్వాసన తోటి అనేక జబ్బులు వచ్చే అమానాలు ఉన్నాయి. స్మశాన వాటిక వద్ద వచ్చే ప్రజలకు అసౌకర్యం అవుతుందని, వచ్చే దీపావళి పండుకు ప్రజలు అక్కడ సమాధుల పండుగ చేసుకుంటారని, పరిసరాలను శుభ్రం చేపించగలరని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మొగిలి పాక రవికుమార్, ఉమామహేశ్వరరావు, డానియల్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరి శేఖర్ సగరకు డాక్టరేట్

**- జిల్లా సగర సంఘం సన్మానం...**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం సగర సంఘం, మహిళా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో జరిగిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ వారు అందించిన డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరని భద్రది కొత్తగూడెం సగర సంఘం అధ్యక్షులు కోడిపాక మల్లేష్ సగర ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేకంగా సన్మానించడం జరిగినది. శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి గోరక సత్యం, స్టేట్ మహిళా అధ్యక్షులు గాండ్ల స్రవంతి, సతీష్, గుంటి శ్రీనివాస్ , గాండ్ల సురేష్, గుంటి కుమారస్వామి, అనిశెట్టి సతీష్, ఓంప్రకాష్, గండికోట కిరణ్, గుంటి కృష్ణ, గండికోట వెంకటేషర్లు, నారాయణమ్మ, కురిమిడ్ల స్వరూప, మహిళలు, యువత, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా సెకటరీ అనిశెట్టి బిక్షపతికి ఆక్సిడెంట్ చికిత్స పొందుతున్న సందర్భంగా వారిని పరామర్శించి రాష్ట్ర సగర సంఘము నాయకులు ఓదార్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**- మండలాల్లో పర్యటించిన కాంగ్రెస్ నేతలు**

**- ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని**

చుంచుపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ( చిన్ని) పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి, లక్షీ ్మదేవి పల్లి మండలాల్లోని గ్రామాల్లో పర్యటించారు. సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ, జడ్పీ మాజీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అగ్రస్థానంలో నిలవాలని పిలుపునిచ్చారు. తాము స్వీకరించిన దరఖాస్తులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, పదవుల కోసం ఆశించకుండా పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని వివరించారు. నాగ సీతారాములు, ఆళ్ల మురళి, మండే హనుమంతరావు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

**- నివాళులర్పించిన జీఎం, అధికారులు...**

రుద్రంపూర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయములో మంగళవారము వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, మన సిఎండి ఎన్.బలరాం ఆదేశాల ప్రకారం మన సింగరేణి వ్యాప్తముగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష ్యం 156.50 లక్షల టన్నులు, ఏప్రిల్.2025 నుండి ఈరోజుకు 71.64 లక్షల టన్నులను ఉత్పత్తి చేయవలసి ఉండగా 72.43 లక్షల టన్నులను ఉత్పత్తి చేసి 79 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉన్నామని ఈ ఉత్పత్తి లక్ష ్యం సాధించుటకు సహకరించిన ఉద్యోగులకు అధికారులకు అలాగే యూనియన్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహన్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంధి, ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి జయంతి

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు, కృష్ణారావు మరియు కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

## - కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

మారుమూల ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు, చంద్రలగూడెం, రేగులగూడెం, బంజర, లక్ష్మీ మ్రదేవిపల్లి, నరసింహ సాగర్, మల్లారం, మందెరకాలపాడు, మొండికట్ట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), యానంబైల్ గ్రామాల లో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు విస్తృత పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాలలో కొత్వాల మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మోలిక వసతులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలవాలని కొత్వాల కోరారు.

## - కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్

పాల్వంచ మండలం ఉల్వనూరు పర్యటన సందర్భంగా లక్ష్మీ మ్రదేవిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బిక్షం తోపాటు ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ మాజీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వాసం మంగయ్య, జమ్ముల రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ముగితే మునలయ్య, బరిపటి ఆనంద్, తౌడోజు బ్రహ్మచారి, మాజీ ఎంపీపీ వర్స నారాయణ, వజ్జా నరేష్, కొర్సా వెంకటేశ్వర్లు, షార్ప సురేష్, రాపోలు రవి, దూలం భారత్, రెడ్డి శ్రీను, కట్టా సోమయ్య, గంధం రామారావు, పరమేష్, పడిగె కోటేశ్వరరావు, కాలం సంజీవరావు, కాలం రాజు, కొర్సా విజయ, సుమలత, గోపాల్, కందుకూరి శ్రీను, బండారి వేణు, రౌతు చంద్రయ్య, తండా సూరయ్య, శెట్టిపల్లి రమాదేవి, యాకిరెడ్డి, నరేష్, పొట్టెయ్య, సామా జనార్ధనరెడ్డి, భద్రా రెడ్డి, సర్పాల లింగయ్య, బుడ్గామ్ కిరణ్, బొశెట్టి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




# సనాతన ధర్మం పేరుతో న్యాయవ్యవస్థపై దాడి...

## - పాల్వంచలో నిరసన

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘోర సంఘటనలో, ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ నేపథ్యంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో స్వేరోస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క మూలస్తంభాలపై, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నామని చెప్పారు. ఇలాంటి హింసాత్మక చర్యలు మన దేశం గర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమన్యాయం, సౌభ్రాదుత్వం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయని చెప్పారు. ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్, స్వేరోస్ అనుబంధ సంఘాలు ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్వేరీ స్వార్థం అధ్యక్షుడు చిలకబత్తిని. వీరయ్య. జిల్లా అధ్యక్షుడు కేసరి రవీందర్. ఈసన్నపల్లి నాగరాజు.(.నాగరాజు.రవి కిరణ్, కిషోర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బిపిటి 2782 విత్తనాలతో రైతులకు పంటనష్టం

## - వరి పంట క్షేత్రాలను పరిశిలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

## - నివేదికలను డిఏఓ కార్యాలయంకు అందజేస్తారని ఏఓ అనూష వెల్లడి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 07(ప్రభాతవార్త):**

వరుణ్ అగ్రిటెక్ కంపెనీకి చెందిన వరి వంగడం బిపిటి 2782 రకం విత్తనాలుతో రైతులు సాగు చేసిన వరిపంట క్షేత్రాలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సందర్శించారు. కల్తీ విత్తనాలు వల్ల వరి పంటల్లో మెలక్కేతిన బేరుకులు విషయం గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు సెప్టెంబర్ 25 న రైతులు ఫిర్యాదు చేసిన సంగతి పాఠకులకు విదితమే. అన్నపురెడ్డిపల్లి మండలం నర్సాపురం గ్రామ రైతులు ఫిర్యాదు మేరకు నర్సాపురం,



నామావరం, ఉటుపల్లి గ్రామాల్లోని వరి పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. బ్యాక్టీరియల్ ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచనలు చేశారు. పంటల్లో బేరుకుల శాతాన్ని పరిగణించి. పంట నష్ట నివేదికలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారి కార్యాలయంకు కెవికె శాస్త్రవేత్తలు అందజేస్తారని. కల్తీ విత్తనాలతో రైతులకు జరిగిన నష్టపరిహారం గురించి వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారితో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు చర్చలు జరుపుతారని. వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి అనూష తెలియజేశారు. కార్యక్రమంలో సైంటిస్టు భరత్, హేమంత్, ఏవో అనూష, ఏఈఓ సరిత, రైతులు ముద్రగడ నాగేశ్వర రావు, పిల్లి కృష్ణం రాజు ,పుచకాయల వెంకట రెడ్డి, సీడ్ డీలర్ భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# షి టీమ్స్, పోక్సో యాక్ట్‌పై అవగాహన సదస్సు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**




కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి ఆనందకని హై స్కూల్ లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఆహతు పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీ టీం అండ్ అహతు ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని, మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు, 18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మేడం, టీచర్స్, షీ టీమ్ ఏ ఎస్ ఐ నాగయ్య, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ,స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి..

## - రేగా కాంతారావు పిలుపు

**ములకలపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉదృతంగా కృషి చేసి మండలంలో గులాబీ జెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ... జిల్లా పరిషత్‌ను 100 శాతం కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల్లో వెన్నులో వణుకు పుట్టేలా ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం నిస్వార్థంగా పని చేయాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, తెలంగాణ ప్రజల 50 ఏళ్ల గోసను తీర్చిన కారణ జన్ముడు కేసీఆర్ అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు మహిళలకు రూ. 2500, తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మాజీ ఎంపీపీ మాట్లా నాగమణి సహా పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరి ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు. బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షి ంచుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి, జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, ఐ ఎల్ పి ఏ అధ్యక్షులు గోపికృష్ణ పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ మారుపాక రమేష్ సాదిక్ పాషా అడ్వకేట్లు భానుప్రియ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సంజీవ్ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ ప్రభాకర్ అంకినీడు ప్రసాద్ మహిళా నాయకులు మేదిని లక్ష్మి మ్మ, దంసలపూడి భాస్కర్, బామ్ సేఫ్ నాయకులు సాగర్, బండి పల్లి కిరణ్, శివ, కొప్పుల రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి ముఠామేస్త్రి జయరాజు మృతి

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



రెడప్పంగి జయ రాజు (70) అనారోగ్యం తో మంగళవారం మృతి చెందారు. సుదీర్ఘకాలంగా అమాలి కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తూ సంఘటిత సంఘటిత కార్మిక రంగాల కార్మికుల సమస్యలపై పోరాటం చేసిన జయరాజు మృతి పట్ల పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు వర్తక వ్యాపార వర్గాలు రాజకీయ పార్టీల నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈయన మృతి కార్మికుల లోకానికి తీరని దన్నారు.

# హైదరాబాదులో మధిర వాసి మృతి

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



మధిర మండలం మాటూరు పేట గ్రామానికి చెందిన తాటికొండ కమలాకర్(35) అనే వ్యక్తి హఠాత్మరణానికి గురైన సంఘటన హైదరాబాదులో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని మాటూరుపేట టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు పెద్ద కుమారుడు తాటికొండ కమలాకర్ హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ జీవ్నన సాగిస్తున్నారు. ఈయన రోజువారి లాగే ఉదయం వాకింగ్కు పోయి తిరిగి వస్తున్న క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య ఇరువురు పిల్లలు ఉన్నారు. కమలాకర్ మృతి గ్రామంలో వారి కుటుంబంలో విషాదాన్ని నింపింది. పలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.




# ఉచిత న్యాయ సహాయం, చికిత్స కోసం డి అడిక్షన్ సెంటర్

**- ఏరియా ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభం**

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ ఆదేశాల ప్రకారం డి అడిక్షన్ సెంటర్ ను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ ప్రారంభించారు. ఉచిత న్యాయ సహాయం, చికిత్స ను ఈ కేంద్రం ద్వారా అందిచడం జరుగుతుందని తెలిపారు. యువత వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లా కోసం పాటు పడాలని తెలిపారు. ఈ పునరావాస కేంద్రం ద్వారా వ్యసనాల నుండి బయటపడటానికి అవసమైనా చికిత్స, సమాజం లో ఒంటరిగా లెమనే భరోసా ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ వో జయలక్ష్మి మ్మ, అడ్వకేట్స్ ఎం రమేష్, ఏ పార్వతి, పిఎల్వి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కబడ్డీ ఎంజెపి బోనకల్ కళాశాల విద్యార్థి సాయి కిరణ్ ఎంపిక..

**బోనకల, ప్రభాతవార్త:**



స్థానిక కళాశాల విద్యార్థి మధిర మండలం కృష్ణాపురం లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర కళాశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడకు పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపాల్ సుష్మ (డి సి ఓ) మాట్లాడుతూ కళాశాల విద్యార్థి అన్ని రంగాలలో తమ ప్రతిభ తో ముందుండి ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థిని అభినందించారు విద్యార్థి అభిరుచులను పరిగణలోకి తీసుకొని వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్స్ జిరవిపి వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఏజెన్సీలో ఎస్టీ రిజర్వేషన్ల మార్పుపై తుడుం దెబ్బ నిరసన

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థ ఎన్నికలలో 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో ఎంపీటీసీ జెడ్పిటిసిలను ఆదివాసులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో 85వ వర్ధంతినిఘనంగా నిర్వహించారు. ఇల్లందు బస్టాండ్ ముందున్న కొమరం భీమ్ విగ్రహం ముందున్న తుడుం దేబ్బ జండా విష్కరణ రమణా లక్ష్మయ్య చేయగా, కొమరం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుగారపూ వీరభద్రం( జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య గారు పాల్గొని మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లా, కెరిమేరి మండలం, సంకేపల్లి గ్రామంలో 1900 సంవత్సరంలో జన్మించి చిన్నతనము నుండే ధైర్య సాహసాలు ప్రదర్శించే వాడు. పటేల్, పట్వారిలు ,వ్యాపారులు, జాంగ్లా తోలు,కోలామ్స్ గోండుల పై చేస్తున్న దౌర్జన్యాన్ని, మోసాలను చూసి మండి పడేవాడు. ఎక్కడికి పోయి అడవి కొట్టి, పోడు వ్యవసాయం చేసిన ఆ భూములు మావి అని జంగ్లా తోలు, కొంత మంది సెట్లు అడ్డు తిరిగేవారు. వీటిని అన్నింటిని చూసిన కొమరం భీమ్ వీటిని ఎదిరించా లంటే మనమందరం ఐక్యం కావాలని 12 గ్రామాలకు సంఘటితం చేసి సాంప్రదాయ ఆయుధాలను చేతపట్టి తిరగబడితేనే జీవించగలమని నైజాం రాజ్యానికి వ్యతిరేకంగా 12గ్రామాలకు రాజ్యాధికారం కావాలని, అటవీపై పూర్తి హక్కు ఆదివాసులకు ఉండాలని, జల్ జంగిల్ జమీన్ మాదేనని మావూళ్ళో మా రాజ్యమే ఉండాలనీ తుపాకు చేతపట్టి 1935 నుండి 1940 సంవత్సరాల వరకు పోరాడి 1940 సమత్సరం ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజునజోడెన్ ఘాట్ కొండల్లో నిజాం పోలీసులకు , భీమకు దళాలకు మధ్య జరిగిన హోరా హోరీ పోవటం లో భీం వీరమరణం చెందాడు. వీరితో పాటు మిగిలిన ఆదివాసి వీరులను కాల్చివేసింది నిజాం ప్రభుత్వం. తుడుం మోతలతో దద్దరిల్లిన జోడెన్ ఘాట్ కొండలు మోనంగా కన్నీరు కాచాయి. ఒక ఆదివాసి విప్లజ్వాల ఆరిపోయింది. కొమరం భీమ్ ఆశ సాధనకై పోరాడుతామని అడవి బిడ్డలు ప్రతిజ్ఞ చేశారు. వీరి పోరాటాని ఆదర్శంగాతీసుకుని 1996 నుండి ఇప్పటివరకు ఆదివాసి హక్కులు, చట్టాలు ,జీవోల విషయంలో నిరంతరం పోరాడుతూనే కొమరంభీం యొక్క పోరాటాన్ని కొనసాగించాలని వారి ఆశయాన్ని కొనసాగించాలని తుడుం దెబ్బ దెబ్బ పోరాడుతూనే ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న హక్కులు, చట్టాలను నీవీర్యం చేస్తూ 1/70 చట్టానికి, పేసా చట్టానికి ,విరుద్ధంగా 5 వ షెడ్యూల్ను అమలు చేయకుండా స్థానిక సంస్థఎన్నికలలో రిజర్వేషన్లను ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, బీసీలకు, జనరల్ చేసి గిరిజ నేతలకు రాజ్యాధికారం కట్టబెట్టడానికి ఏజెన్సీ ప్రాంతంలో ఎంపీటీసీ జెడ్పీటీసీ లను




కేటాయించడం జరిగింది .దీనివలన ఏజెన్సీప్రాంత చట్టాలు 1/70 చట్టం, పైసాచట్టం అమలు కాకుండా రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారు. కొత్తగూడెం జిల్లా ,ఆసిఫాబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా ,ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ పదువులు మొత్తం గిరిజ నేతరులకు కట్టబెట్టి గిరిజనేతరులకు రాజ్యాధికారం వాళ్ల చేతిలో ఉండటం వలన గిరిజలకున్న హక్కులు అమలు కాకుండా చేసి గిరిజనులను మోసం చేయడానికి కుట్ర పండుతున్నారు. దానివలన ఏజెన్సీ చట్టాలు అమలు కాకుండా గిరిజనేతరుల పెత్తనం ఎక్కువైపోయి ఏజెన్సీ లో ఆదివాసి చట్టాలు అమలు కాకుండా అన్ని విధాలుగా నష్టపోయేటటువంటి అవకాశం ఉన్నది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ జెడ్పీటీసీ రిజర్వేషన్లను రద్దుచేసి గతంలో జరిగిన విధంగా ఐదో షెడ్యూల్ అమలు కోసం ఏజెన్సీలో ఎంపీటీసీ జడ్పిటిసి రిజర్వేషన్లను దానితో పాటు జిల్లా చైర్మెన్ లను ఆదివాసులకే కేటాయించాలని తుడుం దెబ్బ నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రంలో లంబాడా లు ఆదివాసీల మధ్య జరుగుతున్న సమస్యపై రాజకీయ పార్టీలో పనిచేస్తు న్నటు వంటి ఆదివాసి నాయకులు రాష్ట్ర ,జిల్లా,మండల, గ్రామస్థాయిలో ఉన్నటువంటి పార్టీలో పని చేస్తున్నటు వంటి ఆదివాసీ నాయకులు ఆయా పార్టీలలో ఒత్తిడి తీసుకొచ్చి ఆదివాసులకు మద్దతుగా నిలబడాలని డిమాండ్ చేయవలసిన అవసరం ఉన్నది. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు దూరంగా ఉండి ప్రతీ మండలం లో పార్టీలకు అతీతంగా ఆదివాసులు అందరు ఒక్కటై ఎంపీటీసీ జెడ్పిటిసీలను నిలబెట్టి, పార్టీలపై, ప్రభుత్వం పై వత్తిడి తేవాలని ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రభుత్వానికి చలనము రావాలంటే ఏజెన్సీ ప్రాంతాల్లో గెలిచిన ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తేనే ప్రభుత్వం మొండి వైఖరి వీడు తుంది ఆదివాసీలందరు విద్యార్థి జేఏసీ, మహిళా జేఏసీ,ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం పై బలమైన పోరాటాలు చేయాలని కొమరం భీం ఆశయం నిలబెట్టాలంటే అన్ని జేఏసీలు ఏర్పడి ఉద్యమం చేయాలని పిలుపు నిస్తున్నాం ఈ క్రమంలో పాల్గొన్న నాయకులు ధనసరి రామమూర్తి, వట్టం కన్నయ్య,దుగ్గారపు వీరభద్రం, సర్పపాక రామారావు, వర్ష పుల్లయ్య, పెనక మంగయ్య, సూర్ణపాక నర్సయ్య, పాయం బాబు, పాయం నారాయణ, పాయం గోపాల్, తొలేం సురేశ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్19 బాలుర కబడ్డీ జిల్లా సెలక్షన్ పోటీలలో మధిరకు చెందిన పి. మనోహర్ ఎంపికయ్యాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఇతను మధిర మినీ స్టేడియం లో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక కోచింగ్ క్యాంపుకు హాజరై మెలకువలు నేర్చుకొని ప్రతిభను చాటుకున్నట్లు ..డి ఎస్ వై ఓ టి. సునీల్ రెడ్డి క్రీడాకారుని అభినందించారు. మధిర ప్రాంతం నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు మధిర మినీ స్టేడియం వసతులను సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు మరింత మంది రావాలి అని ఆయన కోరారు. అడ్మినిస్ట్రేటర్ ఇంచార్జ్ వై. చిన్ని కబడ్డీ కోచ్ కే. ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు క్రీడాకారుడు మనోహర్ను అభినందించారు.

# బిజెపి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా కుంచం

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



మధిర పట్టణమునకు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు, కుంచం కృష్ణారావును బిజెపి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుంచం కృష్ణారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యత ఇచ్చిన జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, బిజెపి రాష్ట్ర నాయకులు ఉదయ ప్రతాప్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు , మంద పాపారావు, మద్దినేని వెంకటేశ్వర్లు లకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసి మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# అమ్మో 8వ.. తారీఖు..



- ఆశావాహుల టెన్షన్.. టెన్షన్
- ఎన్నికలు జరిగేనా..?
- ఈరోజు ఏ తీర్పు రాబోతుంది
- ఎన్నికల్లో నిలిచి గెలిచేదెవరు
- అందరిచూపు ఆ రెండింటి పైనే
- రిజర్వేషన్లు మారుతాయా..!
- తీర్పు సమయం దగ్గర పడేకొద్దీ క్షణ క్షణానికి పెరుగుతున్న ఉత్కం

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 7:**
రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆశ్వాపురం మండలంలో విభిన్న వాతావరణం ఏర్పడింది. ఉద్యోగస్తులు ఒకటో తారీఖు జీతాల కోసం ఎదురుచూసినట్లు రాజకీయ ఆశావాహులు అక్టోబర్ 8 తారీఖు కోసం ఎదురు చూశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ లు ప్రకటించి స్థానిక ఎన్నికలకు సంసిద్ధమైన నేపథ్యంలో ఈ రిజర్వేషన్ ప్రక్రియ పై హైకోర్టు లో పిల్ దాఖలు చేసిన సందర్భంగా ఈ రోజు హైకోర్టు చెప్పే తీర్పు ఏ విధంగా ఉండబోతుంది, రిజర్వేషన్ లు మారతాయా, లేక ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ లపై ఆమోద ముద్ర పడుతుందా అని ఏనిమిదో తారీఖు ఎప్పుడొస్తుంది అని ఎదురు చూసిన పార్టీల నాయకులకు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఆ సమయం ఆసన్నమయ్యే సరికి క్షణక్షణానికి ఉత్కంఠ పెరిగిపోతుంది. ఈ ఎన్నికల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ లో, మండలంలోని ఇతర ప్రధాన పార్టీ లలో గత కొన్ని సంవత్సరాల కాలంగా ప్రజలతో ఉంటూ, వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ ఆర్థికంగా ఆదుకుంటూ డబ్బులు ఖర్చు పెట్టిన నాయకులకు ఈ రిజర్వేషన్లు కంటతడి పెట్టించాయి. కోటి ఆశలతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని అనుకున్న వారి ఆశలు ఆవిరయ్యాయి. రిజర్వేషన్ ల తారుమారుతో ఇటు ఆర్థికంగా నష్టపోయి అవకాశాలు లేక నీరసించిపోయారు. తొలివిడత లోనే ఈ మండలంలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 9 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్నా, వెనువెంటనే గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్నా మండలంలో ఎన్నికల హడావుడి కనిపించటంలేదు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పార్టీలు జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలకు, ఎంపీపీ పదవికి పోటీచేసే ఆశావాహుల పేర్లు మాత్రం నమోదు చేసుకున్నారు. 9 వ తారీఖు నుండి నామినేషన్ ప్రక్రియ మొదలు కావస్తున్నా ఇంకా అధికారికంగా పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక పూర్తి కాలేదు. రాజకీయ పార్టీల మధ్య పొత్తుల అంశం కూడా ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు స్తబ్దత తో వుండిపోయాయి. అందరి దృష్టి అక్టోబర్ 8 పైనే పడింది. ఆ రోజు హైకోర్టు నుండి ఏమి తీర్పు వస్తుందో అని ఎదురుచూస్తున్నారు. మండలంలో రిజర్వేషన్ లు చిత్ర విచిత్రంగా ఉన్నాయి. జడ్పీటీసీ, ఎంపీపీ



రెండు పదవులు కూడా ఎస్టీ రిజర్వ్ గా ఎంపిక కాబడ్డాయి. దీంతో వైస్ ఎంపీపీ పదవికి ఆశావాహులు పోటీ పడుతున్నారు. మండలవ్యాప్తంగా వున్న 12 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు ఎంపీటీసీ స్థానాలు మాత్రమే అన్ రిజర్వడ్ స్థానాలు వున్నాయి. ఇవి కూడా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో, వంద శాతం గిరిజనులు ఉండే తుమ్మలచెరువు, గొందిగూడెం మండల ప్రాదేశిక నియోజక వర్గాలు ఈ రెండు స్థానాల నుండి ఆశావాహులు పోటీచేసి వైస్ ఎంపీపీ పదవి దక్కించుకోవాలని ఆరాట పడుతున్నారు. కానీ అదే క్రమంలో ఆ గ్రామాలలో స్థానికంగా ఉండే ఆయా ప్రధాన పార్టీలలో ఉండే గిరిజన యువకులు పోటీకి సిద్ధం అంటున్నారు. అంతేకాకుండా రిజర్వ్ స్థానాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ పడే రిజర్వేషన్ కేటగిరీ కి చెందిన ఆశావాహులు తగ్గేదే లేదు, రాక రాక వచ్చిన అవకాశాలను వదిలిపెట్టేదే లేదు అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ రిజర్వడ్ ఆశావాహులు ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్ లు హైకోర్టు తీర్పుతో మారతాయి అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మరికొన్ని గంటల్లో రిజర్వేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియ కు సంభంధించిన భవితవ్యం తేలనుంది.




# విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలి

- ఇక్కడ నేర్చుకున్న ప్రతీది మన నిత్యజీవితంలో ఉపయోగపడాలి
- మణుగూరు ఏటీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**



విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏటీసీని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతీది నిత్యజీవితంలో ఉపయోగపడేలా తయారుచేసుకోవాలన్నారు. తొలుత ఏటీసీ పెండింగ్ పనులు, వాటి పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి.రవి, సూపరింటెండెంట్ టీఎన్.జ్యోతిరాణి, ఏటీవోలు శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, నర్సయ్య, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది పూర్ణచందర్‌రావు, సునాద్, అశోక్, శ్రావణి, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రుద్రంపూర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
జిల్లాలోని రుద్రంపూర్, మణుగూరు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల స్థితిని విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏ టి సి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని స్పష్టంచేశారు. రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు, ల్యాబ్ పరికరాల ఏర్పాటు, విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ మరియు సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు. కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో ఏవైనా ఆలస్యాలు జరగకుండా, సమన్వయంతో ముందుకు సాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు . అవసరమైన సవరణలు తక్షణమే చేయాలని, కేంద్రాలు విద్యార్థుల శిక్షణ కోసం పూర్తిగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామవరం ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు గిరిజన నీరాజనం

- శోభాయమానంగా శబరి స్మృతి యాత్ర
- ఆకట్టుకున్న కొమ్ము నృత్యాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటిడిఏ పీవో



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆశ్వయుజ పూర్ణిమను పురస్కరించుకొని మంగళవారం గిరిజన ఉత్సవంగా శబరి స్మృతి యాత్ర శోభాయమానంగా సాగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు సీతారామలక్ష్మణులకు నీరజనం పలికారు. ఈ క్రతువులో భాగంగా కార్య నిర్వహణ అధికారి కే.దామోదర్ రావు సోమవారమే టీఎస్ ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాలకు పంపించి, గిరిజనులను ఆ బస్సుల ద్వారా భద్రాచలం



తీసుకువచ్చారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 6:30 గంటలకు శబరి చిత్రపటంతో గిరి ప్రదక్షణ గావించి, తెలంగాణ టూరిజం వద్ద గల ధమ్మక్క విగ్రహం నందు పూజలు చేశారు. అనంతరం ఆలయంకు చేరుకుని, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. దేవస్థాన ప్రచార రథంతో నిర్వహించిన శోభాయాత్ర అత్యంత శోభాయమానంగా నిలిచింది. గిరిజనులు తమ వెంట తీసుకువచ్చిన ఫల, పుష్పాలను స్వామివారికి నివేదించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులకు దేవస్థానం తరపున కార్యనిర్వహణ అధికారి కే.దామోదర్ రావు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, లడ్డు ప్రసాదం, వసతి మొదలగు సౌక్యర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు చేసిన కొమ్ము నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకను ఐటీడీఏ పీవో బి.రాహుల్ తిలకించి పరవశించి పోయారు.





# ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో పరిశుభ్రతా ప్రమాణాల పెంపు

**-కమిషనర్ పరిశీలనలో నూతన మార్పులు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 07:**





ఖమ్మం నగరంలో ప్రజా ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకొని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో విస్తృత పర్యటన నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమీక్షలో పరిశుభ్రత, పార్కింగ్ వ్యవస్థ, పచ్చదనం మరియు హాస్పిటల్ అభివృద్ధి అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టారు. ఆస్పత్రి ప్రాంగణంలో బైక్, ఆటో, కార్ల పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా సక్రమమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏజెన్సీల పనితీరును సమీక్షించి, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి హార్టికల్చర్ అధికారులను ఉద్దేశించి, ఆస్పత్రి పరిసరాల్లో ఖాళీ ప్రదేశాలను పచ్చదనంగా మార్చి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా ఆస్పత్రి వాతావరణం శుభ్రంగా, ఆకర్షణీయంగా మారుతుందని పేర్కొన్నారు. శానిటేషన్ సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ, ఎవరు ఏ ప్రాంతంలో, ఏ షిఫ్ట్‌లో పని చేస్తున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. క్లీనింగ్ ప్లాన్ రూపొందించి దాని ప్రకారం పనులు క్రమబద్ధంగా సాగేటట్లు చూడాలని సూచించారు. ఆస్పత్రి ప్రాంగణం చెత్త రహితంగా ఉండేలా, వ్యర్థాల నిర్వహణలో ఆధునిక పద్ధతులను అమలు చేయాలని ఆదేశించారు. తదుపరి హాస్పిటల్ అధికారులతో సమావేశమై, ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, లైటింగ్, పార్కింగ్, డ్రైనేజీ వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు మున్సిపల్ శాఖ ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పర్యటన ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి పరిశుభ్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా, సురక్షితంగా ఉంచడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం

## ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన బార్ అసోసియేషన్

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**




మంగళవారం బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో బార్ అధ్యక్షుడు మాట్లాడుతూ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై న్యాయవాది దాడికి ప్రయత్నించిన ఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది అని అన్నారు. అనంతరం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమం లో వివిధ న్యాయవాద సంఘాలు పాల్గొన్నాయి.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం అక్టోబర్ 07, ప్రభాతవార్త :**




మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మహాకవి వాల్మీకిఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సిద్ధం

**- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ**

**ఖమ్మం అక్టోబర్ 7, ప్రభాతవార్త:**




సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పరిధిలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, రఘునాథపాలెం మండలాలలో పార్టీ నిర్మాణం ఉన్న గ్రామాలలో పోటీ చేస్తుందని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా గ్రామీణ ప్రాంతంలో పాలనను గాలికి వదిలేసిందన్నారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ బలపరచాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పోటీ చేయడానికి స్థానిక కమిటీలను అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్, పి మోహన్ రావు, షేక్ సుబహాన్, వివి రావు, వై జానకి, టి మురళి, కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాసిం ఖాన్, జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ నినాదం ప్రతి గడపలో ప్రతిధ్వనించాలి... ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపాలి" అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితమైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్ఠత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి మాట్లాడుతూ.. బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడపగడపలో ఉండాలని అన్నారు. "బిజెపి ఎక్కడుంది అని ప్రశ్నించే వారికి ఇప్పుడు సమాధానం ఒక్కటే – ప్రతి గడపలో బిజెపి ఉంది. ప్రతి ఇంటిలో మోడీ ఆలోచనలే మార్మోగాలి" అని ఆయన ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రోజుకు కనీసం 14 గంటలు పార్టీ కోసం కేటాయించాలి, గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు ప్రతి ఓటరుతో సంబంధం పెంచుకోవాలి అని చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను బలంగా ప్రస్తావించారు. "ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. హామీలు ఇచ్చి ఆచరణలో విఫలమైంది. కానీ బిజెపి ఇచ్చిన మాట వృథా కాదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతోంది. ప్రజలకు ఈ సత్యం తెలియజేయడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత" అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో బిజెపి పోటీ ఖాయం అని వెల్లడించారు. "ఎవరెవరు ఎక్కడ పోటీ చేయాలనుకుంటున్నారో వివరాలను వెంటనే పంపించండి. అర్హులైన వారికి తగిన అవకాశాలు ఇవ్వబడతాయి. ప్రతి స్థానంలో గెలవడం లక్ష్యంగా ముందుకెళ్లాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, నలగట్టు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన బీసీ సంక్షేమ అధికారి

**ఖమ్మం అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 లో ఫలితాల్లో బీసీ సంక్షేమ అధికారిగా ఎంపికయి, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా కేటాయించబడిన సాయిశ్రీజ, శిక్షణ లో భాగంగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా, మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి వున్నారు.



# ఎన్నికల్లో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

## - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మోసాలను ఎండగట్టాలని, అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌పార్టీ నాయకులను ఓటు అడిగేందుకు వస్తే నిలదీయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మణుగూరు మండలపార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మునుపెన్నడూలేని విధంగా రైతులు రాష్ట్రంలో యూరియా కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిఒక్క కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంటా లక్ష్మణ్, పార్టీ నాయకులు ఎడ్ల శ్రీను, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, యూనస్‌షరీఫ్, యాదగిరిగౌడ్, ప్రభుదాస్, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమనిషికి స్ఫూర్తి మహర్షి వాల్మికి జీవితం

## - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**

ప్రతిమనిషికి స్ఫూర్తి మహర్షివాల్మికి జీవితమని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు మహర్షి వాల్మికి జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహర్షి వాల్మికి లాంటి మహనీయుల జయంతి కార్యక్రమాలు సింగరేణి కుటుంబాల్లో ఆధ్యాత్మికతను, నీతి, నిబద్ధతను పెంపొందిస్తాయన్నారు. నేటి యువతరం సాంకేతిక యుగంలో వేగంగా ముందుకు సాగుతున్నప్పటికీ మన సంస్కృతి మూలాలు మర్చిపోకూడదన్నారు. తొలుత మహర్షివాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటరామారావు, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్.రాంబాబు, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీజీఎం వేణుమాదవ్, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, క్వాలిటీ హెచ్‌వోడీ నాగరమేష్, ఎస్‌ఈ ఎస్.ప్రవీణ్‌కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సీఎంవోఏఐ ప్రతినిధి రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రామనర్సయ్య, అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిపికెట్ల ప్రధానం



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూలు విద్యార్థులు ఇటీవల తిరుపతిలో నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) గ్రూపు హెడ్‌క్వార్టర్స్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా ట్రెక్కింగ్ క్యాంపులో పాల్గొని ప్రతిభ చూపారు. ఈ విద్యార్థులకు మంగళవారం స్కూలు ఆవరణంలో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు మస్తానయ్య, ఎన్‌సీసీ ఆఫీసర్ రాజసింహ పాల్గొన్నారు.

# నిత్యవసరాలు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**

మణుగూరు మండలం విప్పలసింగారం గ్రామానికి చెందిన పాల్వంచ హితేంద్ర కుటుంబానికి బండారుగూడెం ప్రాథమిక ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం నిత్యవసరాలను అందజేశారు. ఇటీవల విద్యార్థి హితేంద్ర తండ్రి పాల్వంచ మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి ఉపాధ్యాయులు అవసరమైన నిత్యావసరాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోత్ సావిత్రి, ఉపాధ్యాయులు జి.సరస్వతి, మాలోత్ రామారావు, ఎం.శారద, బి.పద్మ, జి.శారద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్




**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07 :**

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మెంటల్ హెల్త్ అండ్ వెల్‌బీయింగ్ అవేర్నెస్ వీక్‌లో భాగంగా స్ట్రెస్‌ఫ్రీ వర్కింగ్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ షేక్ మీరాహుస్సేన్, జోన్ చైర్మన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటయోధుడు కొమరం భీం

## - జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను



**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 07:**

ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతిని ఆదివాసి సంఘ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విగ్రహానికి జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను మాట్లాడుతూ కొమరం భీం పోరాటం ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమన్నారు. ఆదివాసీ గుడాల్లో తమ రాజ్యం రావాలని అడవుల పై హక్కు ఉండాలని పోరాటం చేశారని అని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు.మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయన్నారు. కార్యక్రమంలో జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# పోషణ మాసం కార్యక్రమం



**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :**

మల్లెలమడుగు 3 అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ టీచర్ పద్మం దీప్తి ఆధ్వర్యంలో స్థానికంగా లభించే ధాన్యం,చిరుధాన్యములు, పప్పులు,కూరగాయలు, ఆకుకూరలు,పండ్లతో అనుబంధ ఆహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ప్రాంతీయంగా పండే కూరగాయలు, పెరటి తోటలు పెంచడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించిత్రైమాసికంలో ఉన్న గర్భిణీ మహిళలకోసం,అంగన్వాడీ టీచర్ల తో గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయ్‌పై దాడి హేయమైన చర్య

## - ముక్తకంఠంతో ఖండించాలి

## - ఈనపల్లి పవన్ సాయి

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :**




భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును కలచివేస్తున్న పరిణామం ఇదని సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. గవాయ్ పై జరిగిన దాడిని ఖండించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి అన్నారు ఈరోజు జరిగిన ఏఐఎస్ఎఫ్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని, ఈ దాడిని తీవ్రంగా ఏఐఎస్ఎఫ్ ఖండిస్తుందన్నారు.ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు భారతదేశపు రాజ్యాంగం,స్వతంత్ర న్యాయ వ్యవస్థ,ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవేనన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదమని,జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారన్నారు.ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, షెడ్యూలు కులాల సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నమని ,న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా మేము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు, చింతల రమేష్, గణేష్, అశోక్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## సి.జె.ఐ పై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



ఇల్లందు అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

సి.జె.ఐ పై దాడిని నిరసిస్తూ మంగళవారం పి.డి.ఎస్.యు ఎస్.ఎఫ్.ఐ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జెకె కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బి.అభిమన్యు, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి డి. ప్రణయ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్, జె.గణేష్ మాట్లాడారు, నిన్నటి రోజున దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో జస్టిస్ గవాయి పై లాయర్ రాకేష్ కిషోర్ చెప్పు విసరటం, సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించబోమంటూ నినాదాలు చేయడం రాజ్యాంగం మీద దాడినని రాజ్యాంగ స్పూర్తికి వ్యతిరేకమని అని వారు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని మతతత్వ సంస్థలు భారత రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ఈ సంఘటనలన్నీ కూడా అందుకు ఊతమిచ్చేలా ఉన్నాయి. దేశంలో ఇప్పటికే మతోన్మాద దాడులు తీవ్రంగా జరుగుతున్న సమయాన సాక్షాత్తు సుప్రీంకోర్టులో జడ్జిపై దాడి జరగడం అంటే మతోన్మాద దాడులు ఎంతటి స్థాయికి చేరుతున్నాయో అర్థం చేసుకోవాలని జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని లాయర్ రాకేష్ పై చట్టపరమైన కఠిన చర్య తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషన్, అరుణ్, ప్రవీణ్, శివ, పి.డి.ఎస్.యు నాయకులు వెంకటేష్, సతీష్, విక్రమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సర్క్యులర్ విడుదల: టియుసిఐ

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ తో పాటు మిగతా అన్ని కార్మిక సంఘాలు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి ఒత్తిడి మేరకు ఈరోజు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడం శుభ పరిణామమని, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి అన్నారు. అనంతరం ఆయన మంగళవారం మాట్లాడుతూ, పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా కొత్తగూడెం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈ సేవలు కల్పిస్తున్నట్టుగా సర్క్యులర్ జారీ చేయడం స్వాగతించే అంశమనీ వారు కోరారు. ఇంకా సింగరేణిలో పండగ జాతీయ పండుగ సెలవులతో పాటు వారి యొక్క వేతనాలు పెంచాలని సింగరేణి యాజమాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిడిపి పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది

**- టిడిపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ**

ఇల్లందు రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ స్పష్టం చేశారు. మంగళవారం ఈ మేరకు వారి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఎంపీటీసీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు పోటీకి నిలబడతారన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం టిడిపి అభ్యర్థులు పోటీ చేస్తారన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటుతూ వారి ప్రేమాభిమానాలు చూరగొందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో టిడిపి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారన్నారు. మండల వ్యాప్తంగా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు కుదుర్చుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసి టిడిపి సత్తా చాటుతుందన్నారు. ఎన్నికల్లో నిలబడుతున్న టిడిపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

## పాలస్తీనాపై దాడులు నిలిపివేయాలి..

**- సదస్సులో నేతల డిమాండ్..**

ఇల్లందు టౌన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



అమెరికా ప్రోద్బలంతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని ఇల్లందు పాలస్తీనా సంఘీభావ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్దనున్న అయిత కాంప్లెక్స్ లో మంగళవారం పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సదస్సు నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలస్తీనాలో ఉన్న ఆయిల్ సంపదపై ఆధిపత్యం కోసం ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులకు పూనుకున్నది అన్నారు. పసిపిల్లలు, మహిళలతో సహా లక్షలాదిమంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1948 కి పూర్వం ప్రపంచ పటంలో లేని ఇజ్రాయిల్ అమెరికా సహకారంతో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పాలస్తీనాను వాళ్ల గడ్డపై వాళ్లను పరాయికరణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆహారం, తాగునీరు, ఆసుపత్రులలో మందులు కూడా అందనీయకుండా చేస్తున్నారన్నారు. తక్షణమే దాడులాపి శాంతిని నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు. మానవత్వం కలిగిన ప్రతి మనిషి పాలస్తీనా ప్రజలకు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మరణించిన పాలస్తీనా ప్రజలకు రెండు నిమిషాలు మోనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సదస్సులో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, సంఘీభావ కమిటీ కన్వీనర్ అవునూరి మధు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత గౌని ఐలయ్య, మాస్ లైన్ రాష్ట్ర నేత చంద్ర అరుణ, సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ నబి, బిఆర్ఎస్ జిల్లా నేత సిలువేరు సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు సాంబ, రాంసింగ్, తుపాకుల నాగేశ్వరరావు, నాయిని రాజు, బంధం నాగయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఆలేటి కిరణ్, ఎండి.జాఫర్, జె.సీతారామయ్య, కొక్కు సారంగపాణి, బాస శ్రీనివాస్, యాకూబ్ షావలి, మహమ్మద్ హిమయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నా బాధ్యత మరింత పెరిగింది

**- ఆర్య వైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జ్ ప్రొద్దుటూరీ నాగేశ్వరావు**

ఇల్లందు రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



జిల్లాలో ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం కృషి చేసేందుకు నా బాధ్యత మరింత పెరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు (నాగన్న) అన్నారు. మంగళవారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా ప్రొద్దుటూరీ నాగేశ్వరరావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంతో పాటు తనకున్న సమయాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. నేను చేస్తున్న ఈ కృషిలో నన్ను అభిమానించి వెన్ను తట్టే ఆర్యవైశ్య సంఘ పెద్దలకు, సమాజానికి చాలా రుణపడి ఉంటాను అన్నారు. నేను చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత తనకు సంఘం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించి నా బాధ్యతను మరింత రెట్టింపు చేశారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ ఆర్యవైశ్య సంఘ బలోపేతం తో పాటు ఆర్యవైశ్యులకు సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో నూతన అవకాశాలు కల్పించేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. నాగేశ్వరావు నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు రావడం పట్ల అభినందనలు తెలియజేస్తూ సంఘానికి , సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నిజాం నవాబును ఎదిరించిన పోరాట యోధుడు కొమురం భీం

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ**

ఇల్లందు రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :




నిజాం నవాబు దోపిడీ దౌర్జన్యాల పాలనను ఎదిరించిన పోరాటయోధుడు కొమరం భీమ్ అని బీఆర్ ఎస్ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం కొమురం భీం వర్ధంతి సందర్భంగా కొత్త బస్టాండ్ ఏరియాలో గల కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి పై ఆదివాసీలకు సామాజిక హక్కు ఉందని కొమరం భీమ్ నినదించారన్నారు. 1928 నుండి 1940 వరకు నిజాం సర్కార్ కు సింహ స్వప్నంలా మారారన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రత్యేక కోసం పోరాటాలు జరిపి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. నేడు ప్రతి ఒక్కరూ కొమురం భీమ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయకులు బజారు సత్యనారాయణ, నెమలి ధనలక్ష్మి ్మ , కోక్కు సరిత, నారాయణమ్మ, పింకీలోద్, రాజేశ్వరి, రవికాంత్, ఘాజి, మసూద్ రబ్, రవితేజ, ప్రవీణ్, కృష్ణ, రమేష్, మహేష్, రాజేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు పరిధి మించి వైద్యం చేయరాదు

టేకులపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు ఆషా డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు జ్వరాలు, డెంగ్యూ, మలేరియా పైన ప్రజలను అప్రమత్తం చేయాలనీ అన్నారు. గ్రామాల్లో తిరుగుతున్న ఆశ వర్కర్స్ తమ ఆరోగ్యం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ పరిధిలో చేస్తున్న ఆర్.ఎం.పి / పి.ఎం.పి లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామీణ వైద్యులకు పరిధికి మించి వైద్యం చేయరాదని సూచించరు. సులానగర్ పీహెచ్సీ నందు కుక్క, కోతి, పిల్లి, కరిచిన వారికి ఆంటీ రాబిస్ వ్యాక్సిన్, పాముకాటు కు ఆంటీ స్నేక్ బైట్ వ్యాక్సిన్, అందుబాటులో వున్నాయి బాధితులు వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, లింగయ్య, పాయం శ్రీను, పి హెచ్ న్ చంద్రకళ, విజయ, వెంకటేశ్వర్లు, కౌసల్య, ఏఎన్ఎం లు, ఆశ లు పాల్గొన్నారు.

# పేటలో వాల్మీకి జయంతి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

అశ్వరావుపేట పట్టణంలోని తూర్పు బజార్‌లో గల వాల్మీకి దేవాలయం వద్ద మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా



నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరించి వాల్మీకి విశిష్టతను వివరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించగా కమిషనర్ నాగరాజు వాల్మీకి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీను, పాపారావు, వెంకటరమణ, నాగేశ్వరరావు, నాగరాజు తోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

ఆదివాసీల హక్కుల కోసం పోరాట యోధుడు కొమరం భీమ్‌కు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఘన నివాళి అర్పించారు. మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంప్



ఆఫీస్ వద్ద కొమరం భీమ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని ఆయన చూపిన ధ్యైర్యం త్యాగం నేటికీ తరానికి స్ఫూర్తి అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు రామన్నగూడెంలో జాయింట్ సర్వే

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామన్నగూడెంలో 2వ రోజైన మంగళవారం రెవెన్యూ, అటవీశాఖల జాయింట్ సర్వే కొనసాగింది. రామన్నగూడెంలో రెవెన్యూలోని సర్వేనెంబర్‌లు 30,36,39లకు సంబంధించి భూ సమస్యపై ఆదివాసీలు గత కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ మూడు నెంబర్‌లకు సంబంధించిన సరిహద్దు రాళ్ళను అధికారులు గుర్తించారు. రామన్నగూడెం నుండి నారాయణపురం మధ్య గుర్తించిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం ఆదివాసీలు, తహశీల్దార్ రామకృష్ణ, రేంజర్ మురళి, సర్వేయర్ నాగరాజు, రెండు శాఖలకు సంబంధించిన అధికార సిబ్బంది పాల్గొన్నారు.



# కాకరవాయి ఎంపీటీసీ రేసులో కాంగ్రెస్ పార్టీలో జోరు మీదున్న కార్యకర్తలు.

## పరిశీలనలో పలువురి ఆశావాహుల పేర్లు..

## అదృష్టం ఎవరిని వివరిస్తే వారిదే పైచేయి

**తిరుమలాయపాలెం అక్టోబర్ 07 ( ప్రభాత వార్త)**

మండల పరిధిలోని కాకరవాయి గ్రామం రాజకీయ వాతావరణం ప్రస్తుతం వేడెక్కింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల హోరులో ఈసారి ఎంపీటీసీ పదవిపై గ్రామంలో పలువురు ఆశావాకులు బరిలో నిలవడానికి సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ ఆధ్వర్యంలో పేర్ల పరిశీలన జరుగుతుండగా, ఎవరికి టికెట్ దక్కుతుందో అనే ఆసక్తి గ్రామ రాజకీయ వర్గాల్లో నెలకొంది. కాకరవాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ల సమక్షంలో ఎంపీటీసీ బరిలో పలువురు ఆశావాహులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఎంపీటీసీ బరిలో కొంతమంది యువత నేను సైతం అంటూ తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. అలాగే గ్రామంలో సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీ కోసం కష్టపడుతూ పార్టీనే నమ్ముకొని పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు కూడా ఆశావాహులుగా తమ పేరును అధిష్టానం వద్ద ఉంచారు. గ్రామస్థాయి నుంచి పార్టీకి సుదీర్ఘ సేవలందించిన యువ కార్యకర్తలతో పాటు వృద్ధ రాజకీయ నాయకులు కూడా ఈసారి అవకాశాన్ని గట్టిగా ఆశిస్తున్నారు. వీరులో కొందరు గత ఎన్నికల్లో విజయంలో కీలకపాత్ర పోషించగా మరికొందరు ప్రజల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నారు. స్థానిక నాయకత్వం అభిప్రాయాలు, మద్దతు సమీకరణాలు, కుల సమీకరణాలు, అలాగే గ్రామంలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి మండల నాయకత్వం, జిల్లా నాయకత్వం ముమ్మరంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఎంపీటీసీ పట్ల తీవ్ర ఆసక్తి కనబరుస్తున్న కారణంగా ప్రతి అభ్యర్థి తమ అనుకూల వర్గాలను చురుగ్గా కదిలిస్తూ ఉన్నారు. ఇకపోతే గ్రామ ప్రజల్లో ఈసారి ఎవరికీ అవకాశం దక్కుతుంది అనే ప్రశ్న చర్చనీయాంశమైంది. పార్టీ వర్గాలు సమతుల్య నిర్ణయంతో ముందుకు రావాలని గ్రామ పెద్దలను సూచిస్తున్నారు. ఎవరి కోరిక తీరుతుందో చివరికి టికెట్ ఎవరికి దక్కుతుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాకరకాయ ప్రజలు రాబోయే కొన్ని రోజుల్లో పార్టీ నిర్ణయం వెలువడే అవకాశం ఉండగా ఇప్పటికే గ్రామ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఉత్కంఠం కొనసాగుతుంది. అధిష్టానం మనసు గెలిచి ఆశావాహుల ఆశలు తీరేనా... ఇప్పటికే గ్రామంలో పట్టున్న కొంతమంది నాయకులు తమ అగ్రనాయకత్వం దగ్గర పట్టును బిగించుకొని ఉన్నారు ఈ సమయంలో ఎంపీటీసీ బరులో నిలవడానికి సిద్ధంగా ఉన్నారు వీరందరూ అధిష్టానం మనసు గెలిచి ఎంపీటీసీ అనేది ఆలోచించవలసిన విషయమే చివరిగా అధిష్టానం మనసు గెలిచేది ఎవరో త్వరలో తేలనున్న నేపథ్యంలో ఎవరిని అదృష్టం వరిస్తుందో అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, బోడ మంజిలాల్, గుర్రాల శ్రీనివాసరెడ్డి, కాకరకాయ కాంగ్రెస్ కార్యకర్తలు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఉప్పునూతల నాగేశ్వరరావు మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ,ఆనుగంటి కృష్ణ ,గూడూరు ఉపేందర్,, గూడూరు ఉమామహేశ్వరరావు, గుండాల ఎల్లయ్య,జి మహేష్, నల్లగట్టు ఎల్లయ్య, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్రీశైలం, ధర్మపురి ముత్తయ్య, గుండెబోయిన ముత్తయ్య, గుండాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.






# న్యాయమూర్తి పై దాడిని ఖండించిన సిపిఎం పార్టీ

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయ్ పై జరిగిన దాడిని సిపిఎం పార్టీ మండల, జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు.




మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై మతోన్మాదుల దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన లాయర్ ను శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో దేశంలో మతోన్మాదులు పెట్రేగిపోతున్నారని ప్రజాస్వామిక వాదులందరూ ఇటువంటి దాడులను ఖండించాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ సీనియర్ నాయకులు దొండా లక్షీ ్మనారాయణ, సిఐటియు మండల నాయకులు మురారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా దమ్మపేటలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ జెల్, జంగిల్, జమీన్ నినాదంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆదివాసీల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచారని ఆయన చూపిన త్యాగం నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పోషకాహారాలపై అవగాహన కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలోని గాండ్లగూడం గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి గుంపు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా పోషకాహా రాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రాంగణంలో చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ఆకర్షణీయమైన ఆహార పదార్థాల ప్రదర్శననుఏర్పాటు చేశారు. స్థానికంగా పండే జొన్న, రాగి, సజ్జ వంటి చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు, పప్పు కూరలు, ఆకుకూర వంటకాలు ప్రదర్శనలో ఉంచి వాటి పోషక విలువలను వివరించారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని సందర్శించారు. అందరికీ చిరుధాన్యాలతో తయారైన పదార్థాలను రుచిచూపించి వాటి ప్రయోజనాలను వివరించారు. గర్భిణీలకు తగిన ఆహారం, విశ్రాంతి, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, ప్రమీల, బుల్లెమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమరానికి ప్రధాన పార్టీలు సై

### స్థానిక అభ్యర్థుల గెలుపు పై ప్రధాన పార్టీలు ధీమా
### ఆచితూచి అడుగులు వేస్తున్న పార్టీలు
### హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

ఏన్కూరు,అక్టోబర్ 07, (ప్రభాత వార్త) :మండలంలో 25 గ్రామపంచాయతీలకు సర్పంచులు..10 ఎంపీటీసీలు..ఒక జడ్పి టిసి ఎన్నికలకు అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీల వేట మొదలైంది.ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేయడంతో స్థానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు సై అం టున్నాయి.ఇప్పటికే గ్రామాలలో ఎన్నికల వేడి రాసుకుంది.ఎక్కడైనా నలుగురు ఒ కచోట కలిస్తే ఎన్నికలపై చర్చ వినిపిస్తుంది. రాజకీయ నాయకులు అభ్యర్థుల బల బ లాలను బేరీజు వేసుకుంటున్నారు.ఎన్నికలు ఏవైనా ప్రధాన పార్టీలలో బలమైన అ భ్యర్థిత్వం పాటు ఆర్థిక బలం కూడా తోడవాలన్నది జగమెరిగిన సత్యం.స్థానిక ఎన్ని కలలో స్థానిక అభ్యర్థి..పార్టీ బలాలు..అభ్యర్థుల మంచి చెడులు కూడా గెలుపుకు దోహదపడతాయి.కొంత ఆలస్యంగా జరుగుతున్న ఈ స్థానిక ఎన్నికలలో కేటాయించిన రిజర్వేషన్ ప్రక్రియతో అధికార పార్టీకి..ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాముల ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.అధికార పక్షం రెండు సంవత్సరాల పరిపాలనలో జరిగిన అభివృద్ధి..సంక్షేమ పథకాలు అమలు..ఇచ్చిన హామీల అమలు..అధికార పక్షం వంటి అంశాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లి అవే గెలిపి స్తాయని ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.స్థానిక సమస్యలు..స్థానికంగా బలమైన నాయకత్వం తమను గెలిపిస్తాయన్న ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ధీమాతో ఎ న్నికలకు సన్నద్ధమవుతున్నారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్..బీఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది.బిజెపి..వామపక్ష పార్టీలు బరిలో నిలిచి తమ సత్తా నిరూ పించుకోను న్నాయి.అయితే ప్రజలు ముఖ్యంగా ప్రధాన పార్టీలు( నేడు) 8వ తేదీన హైకోర్టు కోర్టు తీర్పు కోసం ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నాయి.కోర్టు తీర్పు..రిజర్వే షన్ మార్పు అనే అంశాలపై ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మండలంలో ఎంపీపీ పదవి ఎస్ టి కి కేటాయించడంతో ఎంపీపీ అభ్యర్థి ప్రధాన పార్టీలకు కీలకం



కానుంది.తూతక్క లింగన్నపేట..శ్రీరామగిరి స్థానాలను ఎస్టి మహిళలకు కేటాయిం చారు. ఏనుకూరు1,ఏనుకూరు 2, జన్నారం, స్థానాలను ఎస్టీ జనరల్ కు కేటాయిం చారు.రేపల్లెవాడ, రాఘవపురం,తిమ్మారావుపేట, కేసుపల్లి, బద్రు తండా,స్థానాలను జనరల్ కు కేటాయించారు. స్థానిక అభ్యర్థులు ఎంపీపీ పదవికి పోటీలో బలమైన వా రిని ఎన్నుకుంటారా...అన్న చర్చ మొదలైంది.మండలంలో ఎంపీపీ పదవికి ఎస్ టి మహిళకి కేటాయించడంతో విద్యా అర్హత,అంగ బలం,అర్థ బలం,రాజకీయ ప్రస్థానం పాలన దక్షత వంటి అంశాలపై అభ్యర్థి ఎంపిక కీలకముగా మారనుంది.ఏది ఏమైనా ఈ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు రాజకీయ చదరంగ వ్యూహాలు ఎత్తులకు పైఎత్తులను తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సి ఉందే..ఎన్నిక ల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నారు.




## స్థానిక ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



ఏన్కూరు,అక్టోబర్ 07, (ప్రభాత వార్త) : త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించేందు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగే శ్వరరావు అన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీ..జడ్పిటిసి..సర్పంచులుగా గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అ న్నారు.రెండు లక్షల రుణమాఫీ..రైతు భరోసా..అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు.. ఉచిత విద్యుత్తు..మహిళలకు ఉచిత బస్సు..కొత్త రేషన్ కార్డులు..సన్న బియ్యం..నూతన ఉద్యోగ నియమకాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చే స్తుందని అన్నారు.గ్రామాలలో ప్రతి ఒక్కరూ ప్రజలకు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని నిమ్మల కోరారు.

# సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

### తేమ శాతం 812 ను 1215 శాతం కు మార్చాలి
### అధిక వర్షాలతో తగిన పత్తి దిగుబడి

ఏన్కూరు,అక్టోబర్ 07, (ప్రభాత వార్త): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలును వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు..గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత బోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలును తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.. గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత బోయిన నాగేశ్వరా వు మాట్లాడుతూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ వ్యవసాయ సీజన్లో పత్తి కొనుగోలు నిబంధనలలో తీసుకొచ్చిన మార్పులు



మూలంగా జిన్నింగ్ మిల్లుల్లో య జమానులు కూడా సిసిఐ సెంటర్లకు అవకాశం ఇవ్వటం లేదని రైతులు మరింత ఇ బ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని..తేమ శాతం ఎనిమిది ఉంటేనే కేంద్ర ప్రభు త్వం ప్రకటించిన ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర రైతులకు చెల్లి స్తామని నిబంధన సడలించాలని..తేమశాతం 8 నుంచి 12 ఉండాలని నిబంధనను 12 నుంచి 15 తేమ శాతం కు మార్చాలని డిమాండ్ వారు చేశారు. కిసాన్ కాపాస్ యాప్ లో ఎంట్రీ చేసుకున్నా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని నిబంధన స్మార్ట్ ఫోన్లు వినియోగించలేని రైతులు దగ్గర పత్తి కొనుగోలు నిరాకరించడమే అవు తుందని వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని వా రు కోరారు. ఈ సీజన్లో అధిక వర్షాలు మూలంగా ఎకరానికి 8 నుంచి 12 క్వింటాలు దిగుబడి వచ్చే పత్తి రెండు..మూడు క్వింటాలకు దిగుబడికి పడిపోయిందని..పత్తి రై తులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు.కేంద్ర..రాష్ట్ర ప్ర భుత్వాలు వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని వారు కోరారు.పత్తి బహిరంగ మార్కెట్లో క్వింటాకు ఐదు వే ల రూపాయలు నుంచి ఆరు వేల రూపాయలు లోపు ఉంటుందని వెంటనే సిసిఐ రంగంలోకి వచ్చి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ వారు చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఎంపిటిసి భూక్యా లక్ష్మా, వ్యవసాయ కార్మిక సంఘం మం డల కార్యదర్శి ఇటికాల లెనిన్, రైతు సంఘం నాయకులు తాళ్ళూరి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

### వాహనాల నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలి

## నెంబర్ లేకుండా పేర్లు రాయొద్దు



వైరా అక్టోబర్ 7 (ప్రభాత వార్త) వాహనాల నెంబర్ ప్లేట్లపై తప్పనిసరిగా వాహన నెంబర్ ఉండాలని ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి ముందు వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ పై వాహన నెంబరు తప్పకుండా ఉండాలి అని అన్నారు. అలా కాకుండా వాహన లకు వెనుక నెంబర్ ప్లేట్ పై వాహన నెంబర్ కనిపించకుండా పేర్లు రాస్తే అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక వాహనానికి ఆ బండి నెంబర్ ప్లేట్ చాలా ముఖ్యమని కానీ ఇటీవల కాలంలో కొందరు నెంబర్ ప్లేట్లపై నెంబర్ లేకుండా పేర్లు రాస్తున్నారని అలా రాయటం వాహన నిబంధన ప్రకారం చట్ట విరుద్ధమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనానికి తప్పనిసరిగా ముందు వెనక నెంబర్ ప్లేట్ పై నెంబర్ కలిగి ఉండాలి .అదేవిధంగా వాహనానికి మించిన సైలెన్సర్లు పెట్టి శబ్దాలు చేయొద్దని సూచించారు, ఎవరైనా వెళ్లేటప్పుడు అతి వేగంగా డ్రైవింగ్ చేస్తూ సైలెన్సర్ శబ్దాలు చేస్తే అలాంటి వారి వివరాలను బండ్ల నెంబర్లను పోలీసులకు అందించాలని సూచించారు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని,ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్స్ లేకుండా నెంబర్ వేయకుండా వెనుక పేర్లు రాసుకున్న వాహనాలు పట్టుబడితే అటువంటి వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై రామారావు తెలిపారు.

# పంట వ్యర్థాలను కాల్చి వేయవద్దు

### భూమిలోనే వ్యర్థాలను దున్నితే భూసార రక్ష
### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

కారేపల్లి కారేపల్లి అక్టోబర్ 7 (ప్రభాతవార్త) రైతులు పంట వ్యర్థాలను కాల్చి వేయడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని లోని వ్యర్థాలను దున్నితే భూసారానికి రక్షణగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు.సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మాణిక్యారం, ఎర్రబోడు గ్రామ పంచాయతీల్లో పంట పొలాలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులు వచ్చిన క్రమంలో పంటల దిగుబడికి మేలైన వంగడాలు



అందుబాటులోకి వచ్చాయి. అన్నారు. నీటి వసతి పెరగడంతో ఏటా రెండు పంటలు పండే విస్తీర్ణం అధికమైందని తెలిపారు. ఫలితంగా పంట వ్యర్థాలు సైతం భారీగా పెరగడంతో వాటి నిర్వహణ ప్రస్తుతం రైతులకు సవాలుగా మారిందన్నారు. పంట పూర్తయిన తరవాత ఆ అవశేషాలు మట్టిలో కుళ్లిపోవడానికి ఆయా పంటలను బట్టి నెల నుంచి మూడు నెలల సమయం పడుతుంది. వెంటనే మరో పంట వేయడానికి రైతులు ఆ అవశేషాలను వేస్తున్నట్లు తెలిపారు. రైతులు వ్యర్థాలను కాల్చివేయడందాన్ని చాలా సులభమైన పద్ధతిగా భావిస్తున్నారన్నారు. దానివల్ల భూమి పై పొరల్లో ఉండే సూక్ష్మ పోషకాలకు నష్టం వాటిల్లి భూసారం తగ్గిపోతుందని తెలిపారు .నీటిని శోషించుకునే తత్వాన్ని నేల కొంతవరకు కోల్పోవడంతో అది దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు కంపోస్ట్ తయారీకి మార్గదర్శకాలను రూపొందించి వంట అవశేషాలతో రైతులు దాన్ని తయారు చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్స హిస్తుందన్నారు. బయో విద్యుత్తు ప్లాంట్లను సైతం నెలకొల్పితే ఇలా పలు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరిస్తే పంట పొలాల్లో పొగలు కనిపించవన్నారు.. పర్యావరణానికి కాలుష్యం బెడద కొంతవరకూ తప్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిబట్టు అశోక్ కుమార్, ఏఈఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మద్దులపల్లి లో మెగా వైద్య శిబిరం విజయవంతం

కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త) : మద్దులపల్లి గ్రామంలో ఖమ్మం వైద్యారోగ్య శాఖ, భద్రాచలం ఐటిడిఏ సంయుక్త ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఖమ్మం డిఎంహెచ్వో డాక్టర్ కళావతి భాయ్, ఐటిడిఏ అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సైదులు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ వైద్య సేవలను రోగులతో పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.అందరికీ ఆరోగ్యమును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నా రు.మారుమూల ప్రాంత రోగులు, ప్రజలు, మహిళలు, చిన్నారులకు అందుబాటులో కార్పొరేటర్ స్థాయికి దీటుగా నాణ్యమైన వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నం దున వినియోగించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో నే ఉంటుందని స్పష్టం చేశారు. వివిధ రకాల వ్యాధులు, నివారణ చర్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న సుమారు 357 కి డాక్టర్లు, వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వ హించారు.అవసరమైన వారికి మందులు ను కూడా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న జ్యోతి, డెర్మటాలజిస్ట్ డాక్టర్ అమినాజ్, పీడియాట్రిక్ డాక్టర్ బి.నిరోషా,అప్తమాలో జిస్ట్ డాక్టర్ రాజశేఖర్,పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిలాష్ రెడ్డి, డెంటిస్ట్ డాక్టర్ జె.కీర్తి, కామేపల్లి పీహెచ్సీ వైద్యులు డాక్టర్ నెల్లూరి చందన,డాక్టర్ శిరీష,వైద్య సిబ్బం ది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబి రంలో డిపిఎమ్ఓ వాయం శ్రీనివాసరావు, జి.లింగం నాయక్,కే.వెంకటేశ్వ ర్లు, నరేంద్ర నాయక్,రాధా కృష్ణ, ఎం.లక్ష్మి ఎ.శ్రీని వాసులు, పాల్గొన్నారు.

# అమెరికాలో బోధిస్తున్న మన వేమన శతకం..

## - సృజన పుస్తకాలను అందచేసిన అయ్యదేవర శేషగిరి దంపతులు...

సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త:

అమెరికాలోని తెలుగు కుటుంబాల వారు తమ పిల్లలకు మాతృ భాషను బోధించే క్రమంలో వేమన శతక పద్యాలను కూడా నేర్పుతున్నారు.సత్తుపల్లి పట్టణానికి చెందిన అయ్యదేవర శేషగిరిరావు, మాదిరాజు మాలతి దంపతులు సోమవారం అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ పట్టణం నందుగల కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో సృజన సాహితీ సమాఖ్య పంపిన వేమన శతక పద్య పుస్తకాలను అందచేసారు.శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి స్థాపించిన ఈ దేవాలయంలో తెలుగు కుటుంబాల పిల్లలకు శిబాలదత్తళి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రతి ఆదివారం బాల రామాయణం,బాల భారతం వంటి పురాణాల తోపాటు మాతృభాషను కూడా నేర్పుతున్నారు. ఇందులో భాగంగా మాతృభాషకు సంబంధించిన



వేమన శతకం తోపాటు బాల సాహితీవేత్త పురిమళ్ళ సునంద రాసిన తెలుగు భాషా వాచకాలను స్వచ్ఛంద శిక్షకులు దీప్తి,శరణ్యలకు అందచేసారు.విద్యార్థులకు మాతృభాషా బోధనకు ఈ పుస్తకాలను ఈ సంవత్సరం నుండి ఉపయోగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తకాలను పంపిన సృజన సాహితీసమాఖ్య,పురిమళ్ళ సునంద లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రకాష్ కౌశిక్, తెలుగు కుటుంబాల వారు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

వేంసూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



కార్మికుల సమస్యలు పరిష్కరించి,పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు వేంసూర్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎంఈఓ ఆఫీస్ సబార్డినేట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మిట్టపల్లి. సత్యవతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దండు ఆదినారాయణ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని రావలసిన బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.వీటితోపాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన పదివేల వేతనం వెంటనే ఇవ్వాలని,గత కేసీఆర్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను మోసం చేసిందని,మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రకటించిన 3000 రూపాయలు 18 నెలలపాటు నెలకు 36 వేల రూపాయలు ఇవ్వకుండా మోసం చేసిందని,దండు ఆదినారాయణ విమర్శించారు.మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోడిగుడ్లు,గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,మెనూ ఛార్జీలు పెంచి ఒక్కొక్కరికి 25 రూపాయలు ఇవ్వాలని,పిఎఫ్,ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,ఒక్కొక్క కార్మికుడికి 10 లక్షల రూపాయలు ఉచిత ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతోపాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ జిల్లా నాయకులు ఎస్కె.రంజాన్ బి,మండల అధ్యక్షులు మిట్టపల్లి సత్యవతి,సాదు సూరమ్మ, లోకా వెంకటేశ్వరరావు, పిల్లి బుచ్చాలు, సీతామహాలక్ష్మి గ్ర, వీరవెంకమ్మ, అబ్బులమ్మ, రాగిణి, పార్వతి, శివ, వెంకటేశ్వరరావు, కృష్ణ, ఎస్కే లాల్ మహమ్మద్, హమీద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సి.జె.ఐ.పై దాడితో దేశ గౌరవం బజారున పడింది...

## - ప్రముఖ న్యాయవాది బోయినపల్లి రవి

సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త:

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గౌరవ సి. జె.ఐ. గవాయిపై, ఢిల్లీలాయర్ రాకేష్ కిషోర్ బూటు విసరబోయిన సంఘటనతో దేశ ఔన్నత్యం బజారున పడిందని, ఇది న్యాయవ్యవస్థకు కళంకమని, దీనిని



తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రముఖ న్యాయవాది, జిల్లా కోర్టు మాజీ (పి.ఎ. ఒ) బోయినపల్లి రవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిజెఐకున్న అధికార పరిధిని ఉపయోగించి ఆలాయర్ ను వెను వెంటనే జైలుకు పంప వచ్చునని, కాని ఆయన నమ్ముకున్న బౌద్ధధర్మం ప్రకారం గొప్ప స్థితప్రజ్ఞతను కనబరచి ప్రజల మన్ననలు అందుకున్నారని ఈ సందర్భంగా సిజెఐను బోయినపల్లి ఘనంగా ప్రశంసించారు.

# డివిజన్ స్థాయి అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష

కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త:

కల్లూరు లో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజనల్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సమీకృత కార్యాలయాలు ఏర్పాటుకు పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ ,రోడ్లు భవనాలు ,నీటి పారుదల శాఖ, విద్యాశాఖ, గిరిజన అభివృద్ధి శాఖ, ఫారెస్ట్, వైద్య, ఆరోగ్యం, భూ సర్వే, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, రెవెన్యూ గృహ నిర్మాణం, ట్రెజరీ, ఎక్సైజ్,తదితర శాఖలకు సంబంధించిన డివిజన్ స్థాయి కార్యాలయాలు ఏర్పాటుకు అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది .ఈ సందర్భంగా కార్యాలయాలు ఏర్పాటుకు మ్యాప్ లు పరిశీలించారు. త్వరలో



కల్లూరులో కార్యాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు రాంబాబు ,రవిచంద్ర, తహశీల్దార్ సాంబశివుడు, నవ్య కాంత్, నివేదిత, రూప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ విజ్ఞప్తి మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పర్మిషన్ ఇవ్వగా, మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దికొండ రవికుమార్ ట్రెజరర్ లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వాసం రమేష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్ ,వైస్ ప్రెసిడెంట్ లు మీనా కుమారి, ప్రమీల, ఇ.కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు హెచ్. సత్యనారాయణ, బి



.మారీశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏం స్వామినాథం, లేడీ రిప్రజెంటిటివ్ ఏం.యాద రమణ స్పోర్ట్స్ సెక్రటరీ సిద్ధార్థ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో కి ఒక్కరోజే రూ.37,95,000 వేలు ఆదాయం...

## - ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత

సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త:



దసరా పర్వదినం సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు ఒక్కరోజు 6వ తేది సోమవారం నాడు రూ.37, లక్షల95 వేల,470 రూపాయలు ఆదాయం వచ్చిందని డీఎం ఊటుకూరి సునీత మంగళవారం పత్రికలకు తెలిపారు. గతంలో రాఖీ రోజు రూ.32లక్షలు, గతేడాది దసరా రోజు రూ.34లక్షలు ఆదాయం రాగా ఈసారి గత పండగల కన్నా ఆదాయం అధిగమించామని ఆమె చెప్పారు. 20 అదనపు సర్వీసులను నడిపించామని, ఆరోజు 1.6ఆక్యూపెన్సీ రేషియో సాధించామని, అదేవిధంగా 67.80 ఈ పీకే సాధించినట్లు పేర్కొన్నారు. 55,977కిలోమీటర్లు మేర బస్సులు రాకపోకలు సాగించామన్నారు. ఇదంతా డిపో ఉద్యోగులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడంతోనే సాధ్యమైందని, అందరికీ డిఎం సునీత ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో గేట్ వద్ద ఉద్యోగుల మధ్య కేక్ కట్ చేసి డి ఎం సునీతసంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, ఎంఎఫ్ సిలువేరు.సాహితీ, ఏడీసీలు, సూపర్ వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భధారణ రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం అక్టోబర్ 07, ప్రభాతవార్త :




గర్భధారణకు ముందు మరియు గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర రావు, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఫర్టిలిటీ సెంటర్ లలో చికిత్సకు అయ్యే ఖర్చు నియంత్రణ, రేట్ కార్డు ప్రదర్శన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రసూతి ఆసుపత్రిలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ పై బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.చిన్నపిల్లల దత్తత కోసం సమాజంలో భారీ డిమాండ్ ఉందని, అనవసరంగా పిల్లలను చంపే సంస్కృతి పోవాలని, పుట్టిన తర్వాత దత్తత ఇచ్చేందుకు గల అవకాశాల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని స్కానింగ్ కేంద్రాలు ఎక్కడైనా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 946 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల అనుమతి జారీ చేసే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

## బోదులబండలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ, లయన్ కంటి వైద్యశాల వైరా వారి ఆధ్వర్యంలో బోదులబండ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో దాదాపు 200 మంది కంటి సంబంధిత రోగులకు కంటి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటి సమస్యలతో బాధపడే 35 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాలని వైద్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏటుకూరి వెంకట రామారావు, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, ఐ క్యాంపు చైర్మన్ గెల్లా జగన్ మోహన్ రావు, సొసైటీ మాజీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, యలమద్ది లెనిన్, పొన్నగాని శ్రీనివాసరావు, తెల్లగొర్ల లింగస్వామి, నంచర్ల దేవి ప్రసాద్, దేవరశెట్టి లక్ష్మణరావు, వల్లంచెట్ల భాస్కరరావు, లయన్ కంటి వైద్యశాల డాక్టర్ రవిచంద్ర, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సొసైటీ సభ్యులు పచ్చ తిరుపతయ్య పీర్లెస్ వెంకటాచారి, చిట్ల భాస్కరరెడ్డి, షేక్ ఖాసీం సాహెబ్, బండారుపల్లి నాగేశ్వరరావు, కట్టెకోల చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు రాజకీయాలకు దూరంగా ఉండండి

**ఎన్నికల కోడ్ లో ఉన్నాం, అప్రమతంగా ఉండండి**

**ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో ప్రతీ అధికారి కూడ రాజకీయాలకు దూరంగా ఉండాలని ఇంటర్ విద్యాశాఖాధికారి, నేలకొండపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు స్థానిక ఎన్నికల విషయమై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా కే.రవిబాబు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున్న ఏ అధికారి కూడ ఏ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడవద్దని సూచించారు. గ్రామాలలో రాజకీయ నాయకులు ఉన్న చోట కు వెళ్లి రాజకీయాలు మాట్లాడటం వలన కోడ్ ఉల్లంఘన తో పాటు, తదుపరి చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆయన చెప్పారు. నామినేషన్ సమయంలో ఎవరి పత్రాల మీద కూడ అధికారులు రాసే సహాసం చేయవద్దని ఆయన చెప్పారు. రాజకీయ నాయకులతో ఎక్కడా కూడ భాగస్వామ్యులు కావద్దని ఆయన చెప్పారు. ఎన్నికల ఖర్చు పొదుపుగా వాడాలని ఆయన అన్నారు. ఎన్నికలను సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల తహాశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఏవో యం.రాధ, రిసోర్స్ పర్సన్ పెద్ది జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.



## జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.!

**ఈ భారత దేశం లోని బాధిత ప్రజలు ఇకనైనా మేల్కొవాలి.**

**మనువాదరాకేష్ కిషోర్ పై, దేశద్రోహం కింద వెంటనే కేసు నమోదు చేయాలి.**

**పాలేరు బి.యస్.పి అసెంబ్లీ కమిటీ**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 07(ప్రభాత వార్త)*

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉ!!న్నసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపై సనాతన ధర్మం ముసుగులో సోమవారం జరిగిన మనువాద దాడిని బహుజన్ సమాజ్ పార్టీ, పాలేరు అసెంబ్లీ కమిటీ తీవ్రంగా ఖండించారు.మండలకేంద్రంలో మంగలవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మట్లాడుతూ... జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు అని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే మేము భావిస్తామన్నారు. ఈ దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ,ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్.గవాయిపై జరిగిన దాడి అని తెలిపారు.ఈ దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ,రాజ్యాధికారం దక్కనంతకాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు,దాడులు తప్పవని తెలిపారు.ఇంతకాలం అవమానాలు, అణిచివేతలకు గురైన వర్గాల ప్రజలే ఇప్పుడు దేశాన్ని పాలించాల్సిన అవసరం ఉందని, అప్పుడు మాత్రమే మన జాతులకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కుతుందని అన్నారు.ఈ దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తక్షణమే శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరుపున డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా!!!కార్యదర్శి మట్టే నాగేశ్వరావు,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి!!!కొమ్ము పూలే, మండల నాయకులు పల్లెల రాజేంద్ర ప్రసాద్, పోలేపొంగు నాని పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

**గొర్రెపాటి రమేష్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి.**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 07(ప్రభాత వార్త)*

సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీమండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ కోరారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు పోటు పెంటయ్య అధ్యక్షతన జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రమేష్ మాట్లాడు తూ..రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అని, ప్రజలను ప్రలోవబెట్టి ఓట్లను దండుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్లు నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తున్నారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నిస్వార్ధంగా, ప్రజల గొంతుగా ఉన్న న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించి, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, సర్పంచ్ లుగా పోటీ చేస్తున్న సిపిఐ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించుటకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి, మీయొక్క ఓటును!!!సద్వినియోగం చేసుకోవాలని వారు పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరాస్వామి, పోలేపొంగు నాగయ్య, బ్రాహ్మచారి, పేరం వెంకటేశ్వర్లు, యస్ కే షబ్బీర్,శ్రీకాంత్, మాగి విజయ్, పట్టాబి, లక్ష్మణ్ పాల్గొన్నారు.







## సిపిఐ సీనియర్ నాయకుడు బానోతు లోక్య మృతి

**నివాళులర్పించిన భాగం, దండి, మోలానా**

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవా*

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న తండాకు చెందిన బానోతు లోక్య (95) అనారోగ్యంతో ఇంటివద్ద మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య అయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో నాలుగో కుమారుడు బానోతు రామకోటి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా సమితి సభ్యుడిగా క్రియాశీలకంగా కొనసాగుతున్నాడు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, బానోతు గడ్డ, పాల్తియా శ్రీను, రామ్మూర్తి , జగన్, శాఖ కార్యదర్శి ధరావత్ కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా నాయకుడు మామిండ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు, వైరా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకురాలు చంద్రావతి, మాజీ ఆర్డిఓ పాండురంగ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో సమరానికి సై అంటున్న బిజెపి.

*.తిరుమలాయపాలెం సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ ఈసారి బలంగా బరిలోకి దిగుతుందని, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు . మండలంలోని 18ఎంపీటీసీలు 40గ్రామపంచాయతీల స్థానాలకు పార్టీ తరపున అభ్యర్థులను పోటీకి సిద్ధమవుతున్నామని శ్రీనివాస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే స్వపక్షం, విపక్షం పార్టీలుగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు మిత్రపక్షాలను కలుపుకొని పోటీలో నిలబడతాయని ఊహగానాలు వస్తున్న నేపథ్యంలో, ఇప్పుడు చాప కింద నీరులాగా బిజెపి తెరపైకి మేము సైతం ఎన్నికల బరిలో చక్రం తిప్పుతూ, ఇప్పుతూ మా క్యాడర్ ను కూడా బరిలో నిలబెడతామని బలంగా తమ వాదనను వినిపిస్తున్నారు. ఈ సందర్భంగా నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజాదరణ లభిస్తుందని, మండల వ్యాప్తంగా గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచినదన్నారు. ఇదే ఉత్సాహంతో తిరుమలాయపాలెం మండలంలో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు నిలబెడతామని తెలిపారు. స్థానిక సమస్యలు, అభివృద్ధిలోపం, నిధులు దుర్యోగం వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ గ్రామాల అభివృద్దే మా లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు గ్రామాల వారిగా మద్దతు బలోపేతం చేస్తూ, ఎన్నికల వ్యూహారచనలో నిమగ్నమయ్యారు. మండలం రాజకీయాల్లో బిజెపి ప్రవేశం చురుకుగా మారడం స్థానికంగా చర్చనీయంగా మారింది. పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంచుకొని ఉన్న కార్యకర్తను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజలను పథకాల పట్ల చైతన్యవంతులను చేస్తూ ఈసారి ఎన్నికల బరిలో నిలవాలని భారతీయ జనతా పార్టీ పథకాన్ని పక్కాగా మండలంలో అమలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# సారధి నగర్ అభివృద్ధికి శ్రీకారం





**మంత్రి తుమ్మల**

**95 లక్షల సిసి రోడ్లు, డ్రైన్ల పనులకు శుభారంభం**

**పట్టణ అభివృద్ధి వేగం పెంచుతున్న తుమ్మల"**

**ఖమ్మం (గాంధీ చౌక్) అక్టోబర్ 7: ప్రభాతవార్త**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి వేగం మరింత పెరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం 46వ డివిజన్ సారధి నగర్ రామాలయం వద్ద రూ.95 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్లు, సిసి డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ "మున్సిపల్ సాధారణ నిధులతో పట్టణంలో రహదారులు, కాల్వలు, పారిశుధ్య సదుపాయాల మొదలగు పనులు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి.

ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తాం" అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ ‌నారాయణ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైస్ చైర్మన్ ఎస్.కె. ఫాతిమా జోహార్, కార్పొరేటర్లు కమర్థపు మురళి, కన్నం వైష్ణవి ప్రసన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఇంజినీర్లు వి. రంజిల్, ఏ. కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్, గూడెపు నాగరాజు, దీపక్ చౌదరి, బోజెడ్ల సత్యనారాయణ, బానాల లక్ష ‌ణ్, ఆళ్ల సాయికిరణ్,

ఎస్.కె. రజ్జి తదితరులు పాల్గొన్నారు. సారధి నగర్‌లో ఈ సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు సులభమైన రవాణా, మెరుగైన పారిశుధ్య వసతులు లభించనున్నాయని అధికారులు తెలిపారు.

# ఏసీపి విష్ణుమూర్తికి కన్నీటి వీడ్కోలు

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎమ్మెల్యేలు కూనంనేని, రాందాస్ నాయక్, నాగరాజు, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నివాళి**

**పోలీసు లాంఛనాలతో అంతిమ కార్యక్రమం**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :**

మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సబ్బతి విష్ణుమూర్తి రెండు రోజుల క్రితం హైదరాబాదులోని తన స్వగృహంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన భౌతికకాయాన్ని సోమవారం రాత్రి స్వగ్రామం వెంగన్నపాలెం తీసుకొచ్చారు. ప్రజల సందర్శనార్థం ఎసిపి విష్ణుమూర్తి భౌతికకాయాన్ని తన నివాసంలో మధ్యాహ్నం వరకు ఉంచారు. మంగళవారం ఉదయాన్నే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఎసిపి విష్ణుమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పుట్టెడు దుఃఖంతో కన్నీటి పర్యంతం అవుతున్న ఏసీపి విష్ణుమూర్తి భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులను ఎస్పీ ఓదార్చారు. అండగా ఉంటామని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, వైరా మాజీ ఎమ్మెల్యే లావిడియా రాములు నాయక్ లు విష్ణుమూర్తి భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయవాడ ఐఎస్ డబ్ల్యు డిఎస్పి జార్జి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, ఇంటిలిజెన్స్ ఏఎస్పీ రామోజీ రమేష్, డిఎస్పి వెంకన్నబాబు, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్సై హరిసింగ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎస్సై, రిటైర్డ్ పోలీసు ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ‌, సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి పలువురు పోలీసుశాఖ ఉన్నతాధికారులు విష్ణుమూర్తి భౌతికకాయం వద్ద నివాళులర్పించి, కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, బిజెపి రాష్ట్ర నాయకులు చిలుకూరు రమేష్, సొసైటీ అధ్యక్షులు పాండురంగారావు, మాజీ అధ్యక్షులు పోలుదాసు కృష్ణమూర్తి పలు పార్టీలకు చెందిన ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏసిపి విష్ణుమూర్తి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో పనిచేసి ప్రజలకు సేవలు అందించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు. పోలీస్ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలను





ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విష్ణుమూర్తి భౌతికకాయంతో అంతిమయాత్రను పెద్ద ఎత్తున చేపట్టారు. పోలీసులతోపాటు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో తండ్రి విష్ణుమూర్తి భౌతికకాయంతో ఉన్న పాడెను ఆయన కుమార్తెలు భుజం పట్టి మోయడం పలువురి మనసులను కదిలించింది.



# స్థానిక ఎన్నికలకు సజావుగా జరగాలి

**అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని ఆయన సందర్శించినారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ జిల్లా ఎస్పీ కి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం టు టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ సీఐ కరుణాకర్, త్రి టౌన్ సీఐ శివప్రసాద్, సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యం లో సిఎస్ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో మంగళవారం బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్ కోల్ ఇండియా పరిధిలోని అన్నీ బొగ్గు సంస్థల , వాణిజ్య బొగ్గు మైనింగ్ కంపెనీల ప్రతినిధులతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ఆర్ విది విధానాలపై సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు సింగరేణి సంస్థ తరపున సింగరేణి భవన్ నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ !! సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ లు హాజరైనారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బొగ్గు రంగంలో సిఎస్ఆర్ దాని పాలసీ ఫ్రేమ్ వర్క్ పై అన్నీ బొగ్గు సంస్థల ప్రతినిధులతో సమీక్షను నిర్వహించారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ !! సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డివై.పిఎం బి.గట్టు స్వామి, సీనియర్ పిఓ గౌస్ పాషా, సీనియర్ ఆసిస్టంట్ రవి కిశోర్ పాల్గొన్నారు.